



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 06, మే 2024





# భాష మార్చుకో సీఎం గారు : రేగా

- చీర కట్టుకో ...గాజులేసుకో ....ఎన్నికల ఇంచార్జ్ వెంకటరమణ
- కాంగ్రెస్ నేతల మాటలు విని మోసపోకండి
- కేసీఆర్ ను తిట్టడమే తప్ప ప్రజలకు చేసిందేమి లేదు
- బీ ఆర్ఎస్ ప్రజాపక్షమై ప్రజల గొంతుకై ప్రశ్నిస్తాం
- ఉద్యమం నుండి ఆవిర్భవించిన పార్టీ బీఆర్ఎస్
- లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ బొక్క బోర్ల పడ్డట్టే..
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా ధ్వజం



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను గాలికి వదిలి టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిట్టడమే తప్ప ప్రజలకు ఇచ్చిన ఆరు గారెంటీ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పేర్కొన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి బొక్క బోర్ల పడ్డారని.. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకను బట్టి మనోవేదనతో అక్కసుతో బూతులు మాట్లాడుతున్నారన్నారు.

2 లో..

## టెన్నిస్ క్రీడాకారుడికి ఘనంగా సన్మానం



2 లో..

## పిల్లల స్థాయి నుండి వినియోగదారుల హక్కులను ఎలా పరిరక్షించుకోవాలి



2 లో..

## బెల్ట్ షాపులో బీర్లు పట్టివేత



2 లో..

## జిల్లా స్థాయి ఎంసెట్ మోడల్ పరీక్ష కు అనూహ్య స్పందన



2 లో..

## పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ గా నాగా సీతారాములు నియామకం



2 లో..

# భాష మార్చుకో సీఎం గారు.....రేగా



తాను రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని మర్చిపోయి తిట్ల పురాణాన్ని ప్రదర్శిస్తున్న తీరును బట్టి సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని ధ్వజమెత్తారు. ఇటీవల కొత్తగూడెంలో జరిగిన కాంగ్రెస్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన అనుచితమైన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలన సుదీర్ఘంగా కొనసాగాలని ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని అందుకే బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షమై ప్రజాపక్షమై ప్రజా గొంతుకై 420 హామీలను నెరవేర్చకపోతే కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికైనా, జైల్ బరోకైనా సిద్ధంగా ఉన్నమన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 152 అడుగుల విగ్రహానికి ఏనాడు దండ వేయలేదని, తెలంగాణ సాధన కోసం అమరులైన వారిని స్మరిస్తూ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన దాఖలాలు లేవని, జై తెలంగాణ అని అనలేని సీఎం రేవంత్ రెడ్డి నోట కేవలం జై సోనియమ్మ అనే మాటను జపిస్తున్నాడన్నారు. రాజ్యాంగ నిర్మాణ కర్తను అవమానపరుస్తూ, రాజ్యాంగం పట్ల సీఎం మాట్లాడుతున్న తీరు దయ్యాలు వేదాలు వెల్లించినట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సీఎం పాలన పట్ల మేధావి వర్గం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వాపును చూసి బలుపు అనుకుంటున్నా సీఎం రేవంత్ రెడ్డికి త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు తో దిమ్మతిరిగిపోతుందని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాలని డబ్బులు పంపిణీకీ సిద్ధంగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజలు కాంగ్రెస్ ఇచ్చిన డబ్బులను తీసుకొని కారు గుర్తుకే ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు మోసపూరితమైన ఆరు గ్యారెంటీ పథకాలతో అధికారంలో కి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా మహిళలకు ఒక్క ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ హామీ ప్రజలకు సమకూర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు బోనస్, రైతుబంధు పథకంలో ఎకరానికి రూ 15 వేలు, రైతు కూలీలకు ఇస్తామన్న రూ 12 వేలు ఎప్పుడిస్తారని సవాలు విసిరారు. ఇప్పటికే ఆరు పథకాలు అటకెక్కాయని విమర్శించారు. టిఆర్ఎస్ పాలనలో ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు సంపూర్ణమైన కరెంటు కోతలేని విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని, కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలే తప్ప ప్రజలు వెతల మిగిలించాడే గాని ఏం వరగపెట్టాడని విమర్శించారు. ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా భావించిన ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిన మాట వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 33 జిల్లాలలో ప్రత్యేకమైన మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం నిజం కాదా అని అన్నారు. జరిగే పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావు, మాలోత్ కవితలకు బ్రహ్మాండమైన మెజార్టీ వస్తుందని వారి గెలుపుతోనే కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఉప్పల వెంకట రమణ, మాజీ జిల్లా అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, రాష్ట్ర కమిటీ నాయకుడు మోరే భాస్కర్, అధికార ప్రతినిధి కొలేటి భవానీ శంకర్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు కర్నే మురళి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, కొత్తగూడెం టౌన్ యూత్ అధ్యక్షుడు పోతురాజు రవి, పినపాక నియోజకవర్గ సీనియర్ నాయకులు వట్టం రాంబాబు, మాజీ మండల అధ్యక్షుడు ఎడ్ల శ్రీను, పినపాక యువజన నాయుడు పాయం ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ దుర్గేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే టిఆర్ఎస్ అభ్యర్థులని గెలిపించండి.

-కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు నీటిపై రాతలే.
-మత విద్వేష బిజెపికి స్వస్తి చెప్పండి
-మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పినపాక మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఈ మేరకు ఆదివారం గుండాల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు నీటిపై రాతలేనని ఎద్దేవా చేశారు నేటి వరకు రైతుబంధు రైతు బీమా రుణమాఫీ పథకాలు ప్రజలకు అందచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని అన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలు ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని గత పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు మేలు జరిగిందని రోడ్లు, వంతెనలు, రైతులకు సాగునీరు, త్రాగునీరు, రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా సకాలంలో అందించడం జరిగిందని గుర్తు చేశారు. మళ్లీ బిజెపి గానీ కాంగ్రెస్ పార్టీ గాని కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే పాలన సౌలభ్యం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేస్తారని అన్నారు. బిజెపి పార్టీ మతాల మధ్య కులాల మధ్య విద్వేషాలు సృష్టిస్తు గడుపుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ అభివృద్ధి పథంలో నడవాలన్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలన్న పార్లమెంటు ఎన్నికలలో మహబూబాబాద్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అలోతు కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి భవాని శంకర్, వట్టం రాంబాబు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, మండల అధికార ప్రతినిధి డాక్టర్ రాము, గడ్డం వీరన్న, గడ్డం రమేష్, నిట్ట రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెన్నిస్ క్రీడాకారుడికి ఘనంగా సన్మానం

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) పాల్వంచ పట్టణంలో టెన్నిస్ క్రీడను అందుబాటులోకి తీసుకువచ్చి క్రీడాకారులను తీర్చిదిద్దిన ఘనత ఒక్క వై వెంకటేశ్వర్లు కు మాత్రమే దక్కుతుంది అని టెన్నిస్ క్రీడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి అన్నారు.వై వెంకటేశ్వర్లు ఇటీవల కేటిపిస్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందారు.ఈసందర్భంగా టెన్నిస్ క్రీడా మైదానంలో ఆయనకు టెన్నిస్ అసోసియేషన్ వారు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కొత్తగూడెం,భద్రాచలం నుండి వచ్చిన క్రీడాకారులు పలువురు మాట్లాడుతూ ఒకప్పుడు టెన్నిస్ క్రీడా మైదానం ఒక్క నవభారత్ లో మాత్రమే అందుబాటులో ఉండేది అని అక్కడికి బయటి వ్యక్తులను రానిచ్చే వారు కాదు అని కేవలం ఉన్నత స్థాయి వ్యక్తులకే పరిమితం అయ్యింది అని అన్నారు.కానీ వై వెంకటేశ్వర్లు కేటిపిఎస్ లో టెన్నిస్ క్రీడా మైదానం అందుబాటులోకి తీసుకు వచ్చి బయటి వ్యక్తులను కూడా ప్రోత్సహించి ఈ రోజు వందలమంది టెన్నిస్ క్రీడాకారులను నేషనల్ స్థాయిలో ఆడే విధంగా తీర్చిదిద్దారు అని అన్నారు.ఆయన ప్రోత్సాహంతో అన్నం వెంకటేశ్వర్లు పాల్వంచ నుండి నేషనల్ స్థాయిలో ఆడి సిల్వర్ మెడల్ సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయం అని అన్నారు.అదే తరహా ప్రోత్సాహంతో డాక్టర్ యుగంధర్ రెడ్డి ఎంతో శ్రమకోడ్చి అధికారుల వెంటబడి అప్పటి జిల్లా కలెక్టర్ అణుదీప్ సహకారంతో జిల్లాలో రెండు టెన్నిస్ మైదానాలను అందుబాటులోకి తీసుకు వచ్చారని అన్నారు.వారి సహకారం వృధాకాకూడదు అనే తలంపుతో అన్నం వెంకటేశ్వర్లు మరికొంతమంది సహకారంతో ఎంతో మంది టెన్నిస్ క్రీడాకారులను ఈదేశానికి అందించాలనే తపనతో తన సొంత డబ్బులు ఖర్చు పెట్టీ ఉచిత సమ్మర్ కోచింగ్ కాంప్ నిర్వహిస్తూ కోచ్ ను ఏర్పాటు చేసి పిల్లలకు ఉచితంగా రాకెట్లు బాల్స్ అందిస్తున్నారు అని అన్నారు.పిల్లలను ప్రోత్సహించేందుకు ప్రతీ ఆదివారం టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నారు అని అన్నారు.ఇప్పటికే కొత్తగూడెంలో యాభై మంది పాల్వంచలో నలభై మంది పిల్లలకు పైగా శిక్షణ పొందుతున్నారని తెలిపారు.వారిలో నుండి మెరుగైన ప్రదర్శన చూపిన పిల్లలను స్టేట్ స్థాయిలో నేషనల్ స్థాయిలో ఆడించడమే తమ లక్ష్యంగా పెట్టుకున్నారనీ తెలిపారు.వై వెంకటేశ్వర్లు పదవీవిరమణ పొందారు కావున పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటారని వారి సలహాలు సూచనలతో ముందుకు వెళతామని అన్నారు.ఈకార్యక్రమంలో టెన్నిస్ క్రీడా జిల్లా సెక్రటరీ జకిరయ్య కోచ్ దేవేందర్ సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఎంసెట్ మోడల్ పరీక్ష కు అనూహ్య స్పందన

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఎంసెట్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది .వివిధ కాలేజీల్లో చదువుతున్న ప్రభుత్వ ,ప్రైవేటు కాలేజీల విద్యార్థులు దాదాపు 83 మంది మోడల్ పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. బ్రిలియంట్ కాలేజ్ అధినేత బిఎన్ఆర్ ఎంసెట్ మోడల్ పరీక్ష నిర్వహించి మారుమూల ప్రాంత విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లితండ్రులు ఎంతగానో కొనియాడారు, ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ రెండు రోజుల లో నిర్వహించే ఎంసెట్ పరీక్ష కు హాజరు అయ్యే విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించడానికి ఈ మోడల్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఎంసెట్ పరీక్ష హాజరైన గ్రామీణ ఏజెన్సీ విద్యార్థులకు మ్యాథ్స్ సైన్స్ సబ్జెక్టుల లో వారి సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలియజేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మీరంతా డాక్టర్లు ఇంజనీర్లు అయి భారతదేశంతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ గా నాగా సీతారాములు నియామకం

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల కమిటీ కో-ఆర్డినేటర్ గా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములును నియమిస్తు మాజీ ఎమ్మెల్సీ, ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘు రాంరెడ్డి గెలుపు కోసం కొత్తగూడెం నియోజకవర్గంలో తీవ్రంగా శ్రమిస్తున్న సీతారాములు పై నమ్మకంతో ఖమ్మం నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల కమిటీ కోఆర్డినేటర్ భాధ్యత అప్పగిస్తు ఉత్తర్వులు జారీ చేసింది.

## పిల్లల స్థాయి నుండి వినియోగదారుల హక్కులను ఎలా పరిరక్షించుకోవాలి

- అవగాహన కల్పించిన శ్యామ్

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - స్కూల్ పిల్లల స్థాయి నుండే వినియోగదారుల హక్కులను ఎలా పరిరక్షించుకోవాలని శ్యామ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆదివారం మండల కేంద్రంలోని రామచంద్ర డిగ్రీ కాలేజ్ లో జరిగిన అవగాహన కార్యక్రమంలో హక్కులుఎలా పరిరక్షించుకోవాలి, ఏదైనా సమస్య ఏర్పడితే మేమున్నామంటూ, పూర్తిస్థాయి పరిష్కారాన్ని అందిస్తామంటూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రాజ్యాంగాన్ని రద్దుచేసే ఆలోచన దిశగా ప్రధాని మోదీ

**-దేశ ప్రధానమంత్రి మోదీని ఓడించడమే లక్ష్యం గా పనిచేయాలి..**
**-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనువాదాన్ని అమలు చేసే ఆలోచన దిశగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ కుట్ర చేస్తున్నాడని, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు అన్నారు. భద్రాచలం పట్టణం ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు జరిగినది. ఆదివారం పుట్టి రవి అధ్యక్షతన జరిగిన సమావేశమునకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మాతోన్మాదాన్ని రెచ్చగొట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కు అన్యాయం చేయడానికి ఆలోచన దిశగా పయనిస్తున్న బిజెపి పార్టీని ఓడించాలన్నారు.జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ గెలిసి మళ్లీ ప్రధానమంత్రి అయితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడమే ఉద్దేశ%శీ%గా పలు మార్లు సభల లో తన ఉద్దేశ్యమును బహిర్గతం చేశాడని కనుక ఈ ఎన్నికల్లో మోదీ నీ ఓడగొట్టడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన గుర్తు చేశారు.బిజెపి గత ప దేండ్లకాలంలో దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టి దేశాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ప్రధానమంత్రి తన కుర్చీని కాపాడుకోవడం కోసం దేశం లో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నాడని, కలిచి మెలిసి ఉన్న ఎస్సీ ఉప కులాలైన మాల, మాదిగల మధ్య వివాదాలు రేకెత్తిస్తున్నాడని, ఆవేదన వ్యక్తం చేశాడు.అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణ చెల్లదని ఇచ్చిన తీర్పుని ప్రధాని మోది గౌరవించకుండ దేశ న్యాయస్థానం సుప్రీంకోర్టును కూడ అవమాన పరుస్తున్నాడని అన్నారు.ఈ క్రమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఆ పార్టీ ముఖ్య నాయకులు బహిర్గతం గానే ప్రకటిం చడం ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీల వారిపై అరాచకాలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కనుక మాలలు, మాల విద్యార్థులు మేధావులు, అందరూ కలసి ఐక్యతతో మాలల సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లాడి జయరాజు, దాసరి కనకయ్య, బాల్ల రామకృష్ణ కుసిని శ్యాం సుందర్, దేగల రాజు, కుసిని కార్తీక్ , కుసిని సాత్విక్, జాశ్వంత్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవం దహన సంస్కారలకు వితరణ



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం గోదావరిలో గత రెండు రోజుల క్రితం వెలికి తీసిన అనాద మృతదేహం దహన సంస్కారం నిమిత్తం భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రూ 2 వేలు వితరణ అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. భద్రాచలం పట్టణ పోలీస్ వారి అభ్యర్థన మేరకు సహకారం అందజేసినట్లు అధ్యక్షులు తోకల నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస మూర్తి, కోశాధికారి సాయి తేజ తెలియజేశారు.

## బెల్ట్ షాపు పై ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు దాడి




భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):- భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్ ఏరియాలోనిబెల్ట్ షాప్ పై ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారంఒక్కసారిగా దాడి చేశారు. దీంతో షాప్ లో ఉన్నమద్యం సీసాలను పట్టుకున్నారు. విషయాన్ని ఎక్సైజ్శాఖ అధికారులకు సమాచారం అందించి పట్టుబడినమద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్అమలులో ఉన్న నేపథ్యంలో అక్రమంగా మద్యవిక్రయాలు చేయడం చట్టరీత్యా నేరమని అధికారులువెల్లడించారు.

# స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఈవీఎంలు

**- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్..**





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):- మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో పినపాక (ఎస్టి) అసెంబ్లీ సెగ్మెంట్లలో 250 పోలింగ్ స్టేషన్లకు గాను ఈవీఎం లను పరివేక్షించి పరిశీలించి స్ట్రాంగ్ రూములో భద్రపరచడం జరిగిందని, పినపాక అసెంబ్లీ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ వెల్లడించారు.ఆదివారం మణుగూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన ఈవీఎం లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ప్రజా ప్రతినిధులు భద్రతా సిబ్బంది పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్‌కు తాళాలు తీసి ఈవీఎం మిషన్లు, వివిలు, సివిలు, వివి ప్యాట్లు అన్ని సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించి, 30 సెక్టార్లు ఏర్పాటు చేసి, సెక్టర్ అధికారులు పిఓలు, ఏపీవోలు సిబ్బంది సహకారంతో సెక్టర్, పిఎస్ వైజ్ గా ఈవీఎం కమిషనింగ్ చేసి డిస్ట్రిబ్యూషన్‌కి ముందు స్ట్రాంగ్ రూములో భద్రపరచడం జరిగిందని తెలిపారు. వీవీలు 624, సివిలు 312, వివి ప్యాట్లు 350, రిజర్వ్ మిషన్‌తో కలుపుకొని, ఇంజనీర్ల సమక్షంలో జాగ్రత్తగా పరిశీలించి 23 మంది అభ్యర్థుల ఓట్లు వేసే బ్యాలెట్ పేపర్ అంటించి, మిషన్లు అన్నియు సక్రమంగా పనిచేస్తున్నది, లేనిది పరిశీలించి ,జాగ్రత్తగా సీలు వేసి స్ట్రాంగ్ రూమ్‌కి చేరవేయడం జరిగిందన్నారు. సెక్టరల్ ఆఫీసర్లు, పిఓలు ,ఏపీవోలు, సపోర్టింగ్ సిబ్బంది, పోలింగ్ తేదీకి ముందు రోజు ఈవీఎం మిషన్లను పోలింగ్ మెటీరియల్ తీసుకొని వెళ్లే రోజు మాత్రమే ప్రజాప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరవడం జరుగుతుందని, అంతవరకు సిఆర్పిఎఫ్ జవాన్లు, పోలీసుల రక్షణలో 24 గంటలు కాపలా కాయడంతో పాటు స్ట్రాంగ్ రూమ్ పరిసరాలు, స్ట్రాంగ్ రూమ్ దగ్గర సీసీ కెమెరాల నిఘా నీడలో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ క్రమంలో భాగంగా సెక్టార్ వైజ్ గా ఈవీఎం కమిషనింగ్, సెక్టార్ వైస్ గా పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎలక్షన్ డి టీ నాగరాజు, ఈవీఎం నోడల్ ఆఫీసర్ ముజాహిద్, ఆర్ ఐ కృష్ణ, ఐటీడీఏ ఏడి అగ్రికల్చర్ భాస్కర్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, రేవెన్యూ సిబ్బంది, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ కళ్యాణం..

**-ముగిసిన పెద్దమ్మ తల్లి తిరునాళ్లు...**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవంగా పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ కంచు పెద్దమ్మ తల్లి తిరునాళ్ళ మహోత్సవం ఆదివారంతో ముగిసింది. చివరి రోజు అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం, పెద్దమ్మ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అగ్నిగుండ ప్రవేశం వీక్షించేందుకు భక్తులు పోటెత్తారు. కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. తిరునాళ్లకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ గత ఐదు రోజులుగా జరుగుతున్న పెద్దమ్మ తిరునాళ్ల మహోత్సవానికి సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలు, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ధారావత్ పుల్లారావు, శ్రీనివాస్, రాముడు, నాగేశ్వరరావు, రాఘవులు, బాసింగ్, వెంకటేశ్వర్లు, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## బలరాం నాయక్ మాతృమూర్తికి నివాళులర్పించిన ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంటరీ అభ్యర్థిపోరిక బలరాం నాయక్ మాతృమూర్తి స్వర్గీయ లక్ష్మీబాయి భౌతికాయాన్ని ఇల్లందు కాంగ్రెస్ పట్టణ మండల నాయకులు ఆదివారం హనుమకొండ లోని వారి స్వగ్రాహానికి వెళ్లి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బలరాం నాయక్ కుటుంబ సభ్యులకు లక్ష్మీబాయి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మండలపార్టీ ప్రెసిడెంట్ పులి సైదులు, నాయకులు ధనియాకుల రామారావు. కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి. ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర నాయకులు ఎస్టి మహబూబ్,వైస్ ప్రెసిడెంట్ సైరా మిరా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈశ్వర్ గౌడ్, పదిల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కారల్ మార్క్స్ జయంతి వేడుకలు



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)** – మార్క్సిస్ట్ మహా ఉపాధ్యాయుడు కారల్ మార్క్స్ 207వ జయంతి వేడుకలను ఆదివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ కార్యదర్శి అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ శ్రేణులు నాయకులు ఘనంగా నిర్వహించారు. మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో మండల పార్టీ కార్యదర్శి అబ్దుల్ నబి మాట్లాడుతూ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆనాడు కార్మికుల శక్తిని దోచుకొని పెట్టుబడిదారులు నియంతృత్వ పాలన,ఫాసిస్టు విధానాలు అవలంభిస్తుంటే దీనినీ అడ్డుకట్ట వెయ్యాలని కారల్ మార్క్స్ తన 17వ ఏటా నుండి అధ్యయనం మొదలు పెట్టి పెట్టుబడి గ్రంథం రాసిన మహోపాద్యాయుడు కారల్ మార్క్స్ అని కొనియాడారు. ఆయన రచించిన మార్క్సిజం సిద్ధాంతం 200 సంవత్సరాలు దాటినప్పటికీ ఆనాడు ప్రపంచం ఏ గమనంలో పయనిస్తుందో ముందుగానే అర్థం చేసుకొని రచించాడని అన్నారు.కార్మికుల ఐక్యతంగా ఉంటే సామ్రాజ్యవాదులను గుత్తపెట్టుబడి దారులను విధానాలు నశింప చేయవచ్చునని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నేడు భారతదేశంలో కుల,మతాల మధ్య చిచ్చు పెడుతూ మత విద్వేషాలు సృష్టిస్తూ ప్రజల్ని నయవంచన చేస్తూన్న బిజెపి పార్టీ పబ్బం కదుపుతున్నదని అటువంటి మతోన్మాద పార్టీ అయిన బిజెపిని నిలువరించి ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థుల్ని గెలిపించుకున్నట్లయితే భారతదేశం మనుగడ కాపాడుకోవచ్చునని అన్నారు. కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తూ మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తెచ్చి రాజ్యాంగాన్ని మార్చే దానికి బిజెపి కుట్ర పన్నుతున్నదని తెలిపారు. బిజెపి పార్టీ విధానాలను వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి అభ్యర్థులకి ఓటు వేసి బిజెపి పార్టీని అంతమొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఆలేటి కిరణ్ కుమార్, హాజర, సర్వన్ కుమార్,హుస్సేన్,మద్దెల వీరస్వామి ,నరేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి లాంటి ఫాసిస్ట్ శక్తులను ప్రజాక్షేత్రం నుండి వెలివేయాలి







**–సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు.**

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– దేశంలో అసాధారణ పరిస్థితుల్లో లోక్ సభ ఎన్నికలు జరుగుతున్నాయని తిరిగి బిజెపి అధికారంలోకి వస్తే దేశంలో ఫాసిజం వస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు కేజీ రామచంద్రన్, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి అన్నారు. ఆ పార్టీ ఇల్లందు డివిజన్ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం మండలంలోని పోలవరం గ్రామంలో ఆదివారం జరిగింది.సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని, భారత రాజ్యాంగం మనకు తెలియకుండానే చెత్తబుట్టలో విసిరి వేయబడుతుందని ప్రజాస్వామిక శక్తులు, దళితులు ,మేధావులు, రాబోవు కాలంలో చెరసాలలకే పరిమితం అవుతారని ఇలాంటి ప్రమాదకర పరిస్థితిలో కనీస బూర్జువ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకొనుటకు బిజెపిని దాన్ని అనుసరించే శక్తులను ఓడించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.నేడు దేశంలో బిజెపిని ఓడించగలిగే శక్తి ఇండియా కూటమికే ఉన్నందున ప్రజలు ఇండియా కూటమిని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమానికి ఆ పార్టీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ ,గుమ్మడి నరసయ్య, నాయిని రాజు, రేసు సుభాష్ చంద్రబోస్, ఎస్ కే యాకూబ్ షా వలి ,వాంకుడోత్ అజయ్, ఎదలపల్లి సావిత్రి, ఆవుల కిరణ్, బుర్ర వెంకన్న, బుర్ర రాఘవులు,బొర్ర వెంకన్న, రామ్ కోటయ్య, కొమరం శాంతయ్య ,పూణేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోదుమూరి జన్మదిన వేడుకలు



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ జన్మదిన వేడుకలు ఆదివారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని దయాకర్ తో భారీ కేకును కట్ చేయించారు. అనంతరం మండల నాయకులు మొత్తం దయాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, గాదె శివ ప్రసాద్, సారేపల్లి శేఖర్, కేశబోయిన నరసింహారావు, గుగులోత్ బాబు, సంకా శంకర్, బుంగ శీను, ఎస్.కె ఇమ్రాన్, బానోత్ రాముడు, చాపలమడుగు లక్ష్మణ్, మెకానిక్ చారి, సిహెచ్ ప్రసాదు, ఆలకుంట రామదాసు, వెంకటేశ్వర్లు, కళ్యాణపు శంకర్, చాపలమడుగు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్రమంత్రి బలరాం మాతృమూర్తి కి నివాళులర్పించిన మడత వెంకట్ గౌడ్



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ మాతృమూర్తి లచ్చి భాయ్ హనుమకొండలో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆదివారం హనుమకొండ బలరాం నాయక్ ఇంటికెళ్లి లచ్చి భాయ్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనిగరపు రమేష్, మామిడి శివ,శేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో జనసేన అభ్యర్థి పవన్ కళ్యాణ్ గెలుపుకై ప్రచారం నిర్వహిస్తున్న షేక్. రహీం...





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –ఆంధ్రప్రదేశ్ లోని పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ గెలుపుకై అశ్వరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు షేక్ అబ్దుల్ రెహమాన్ , జనసైనికులు ఆదివారం పిఠాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు తెలియపరుస్తూ జనసేన పార్టీ మద్దతుతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఓటర్లకు తెలియజేస్తూ ప్రచార జోరును కొనసాగిస్తున్నారు. ఈ దిశలోనే పిఠాపురం నియోజకవర్గ అభ్యర్థి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలని ప్రజలను కోరుతున్నారు. ఈ ప్రచారంలో భాగంగా జన సైనికులు జంగా చంద్రశేఖర్,శీలం వెంకట్, గోపిశెట్టి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.


**ABDULKALAM INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES**

Vepalagadda, Kothagudem, Bhadradri Kothagudem Dt ,TS PIN-507120

Email Id: akits.org@amall.com,contact9704545494,9133397892,89780674684,9441506774

Interested and Eligible candidates can attend walk in interview on 07-05-2024 to 08-05-2024 from 10:00 am to 5:00 pm in the college premises for the post of **Principal/Professor/Associate Professor/AssistantProfessor** in the Departments of **(ECE,EEE,MECH,CIVIL,CSE,MINING,PHYSICS, MATHEMATICS CHEMISTRY,ENGLISH)** Interested candidates have to bring Original certificates, PAN CARD, adhar card, Experience certificates and two passport size photo graphs. if the candidate is unable to attend walk-in-interview can send their Resume and scanned documents fo whatsapp above phone numbers or mail: **akits.org@gmail.com**

Sd/-

Management

# బీజేపీలోకి భారీగా చేరికలు

## -సింగరేణి ప్రజాప్రతినిధులు గుండుగుత్తాగా...
## -కమలం బాట పట్టగా...
## -మన విజయం ఖాయం: బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు








**ఖమ్మం సూర్య బ్యూరో/ సింగరేణి మేజర్ న్యూస్.**

ప్రతిష్ఠాత్మక పార్లమెంటు ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ భారతీయ జనతా పార్టీలో చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం ఒక్కరోజే కారేపల్లి మండలంలోని ఐదు మంది ఎంపీటీసీలు, 20 మంది తాజా మాజీ సర్పంచులు, 50 మంది వార్డ్ మెంబర్స్, రఘునాధపాలెం మండలంలోని పలువురు గిరిజన ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ ల నుంచి బీజేపీ లో చేరారు. ప్రధాన మంత్రి మోడీ చరిష్మా, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా జయకేతనం ఎగరవేస్తున్న తాండ్ర వినోద్ రావుల విజన్ లకు ఆకర్షితులై వారంతా పార్టీలో చేరారు. ఖమ్మంలో జరగబోతున్న పెను మార్పులో తామంతా భాగస్వాములం కావాలని బీజేపీలో చేరినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా ఆదివారం ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ ఖమ్మం కాంగ్రెస్ నేతల గుండెల్లో గుబులు మొదలయ్యింది, ఎన్నికల ప్రచారంలో నైనా ప్రజలను కలుసుకోకుండా ఏసీ గదుల్లో కూర్చుంటున్న ఆ పార్టీ నేతల నిజ స్వరూపాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని అన్నారు. బంజారా సోదర, సోదరీమణులు పెద్ద సంఖ్యలో బీజేపీ లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. గిరిజన నాయకులు కృష్ణ రాథోడ్, జాటోత్ మోహన్, రవి రాథోడ్ నాయకత్వంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులెత్తిస్తున్న తీరుకు ముగ్ధుడినై సేవారంగం నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని, ఖమ్మం ఎంపీ గా ఒక్క అవకాశం కల్పిస్తే కేంద్రం నుంచి అన్ని పథకాలు, ఎన్నో నిధులు రప్పించి అభివృద్ధి సాధిస్తానని వినోద్ రావు చెప్పారు. తక్కువ సమయంలోనే ప్రజల నుంచి తనకు లభించిన స్పందన అపూర్వమని, ఇందుకు సహకరించిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.మన ఖమ్మం ను ఎలా అభివృద్ధి చేసుకోవాలో బైట నుంచి వచ్చిన వ్యక్తి చెప్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామి రెడ్డి ని పరోక్షంగా అన్నారు. కాంగ్రెస్ నేతలు గెలిస్తే వారి పర్సనల్ గా డెవలప్ అవుతారని, వారి బిజినెస్ మీద ఫోకస్ చేసి ప్రజలను అశ్రద్ధ చేస్తారని వినోద్ రావు అన్నారు. కాంగ్రెస్ 30, 40 సీట్లు కూడా దాటవని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 400 సీట్లతో ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామాల, పట్టణ స్వావలంబన కోసం తనకు తెలిసిన ప్రముఖ ఎన్నారై లు, పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు.మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ రామారావు మాట్లాడుతూ.. బంజారా సోదరులు పార్టీలోకి రావడం అభినందనీయమన్నారు. అయోధ్య రామ జన్మభూమి లో భవ్యమైన రామ మందిర నిర్మాణంతో 500 ఏళ్ల హిందువుల కల సహకారం చేయడం జరిగిందన్నారు ఈన్నేళ్లు మీరేం చేశారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో గెలిచే సీట్ల లో ఖమ్మం మొదటి వరసలో ఉంటదన్నారు.కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా బీజేపీ చరిత్రలో ఈరోజు ఒక సువర్ణ అధ్యాయం.. గిరిజన ప్రజా ప్రతినిధులు బీజేపీ లో రావడమన్నారు. అమలు కానీ హామీలతో కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేదని విమర్శించారు. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా మోడీ గారి కోసం ఓటు వేస్తామని చెబుతున్నారని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ 100 కు 100 శాతం ఖమ్మం పార్లమెంట్ లో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుస్తారని చెప్పారు. ఆయన ఎన్నికల ప్రచారంలోగ్రామస్తుల ఆదరణ బాగుందన్నారు. బిజెపి మెజార్టీ హిందువుల పక్షమని అదే విధంగా మైనార్టీల పట్ల ప్రేమతో ఉంటామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటర్లు బీజేపీ కి వేయాలని కోరారు.రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి కృష్ణ రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ లో గిరిజన సమాజ ఓటు రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. ప్రధాన మంత్రి మోడీ ఇచ్చేది హామీలు కాదనీ, అవి నమ్మదగ్గ గ్యారంటీలన్నారు. దరావత్ సౌద్యానాయక్ (ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు), వరలోత్ సుఖ్యా నాయక్ (అప్పాయి గూడెం మాజీ ఎంపీటీసీ), భూక్యా రంగారావు (సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు), మాలోత్ అంజి (సర్పంచ్, ననునగో తండా), అజ్మీరా అరుణ (అప్పాయిగూడెం సర్పంచ్), వాంకుడోత్ కృష్ణ (వెంకటాయపాలెం తండా), ధరం సోహ మౌనిక, భానోత్ శంకర్ పాటి మీద గుంపు, ధరావత్ రాజు, కెలోత్ భారతి, గూగులోత్ కృష్ణ, తేజావత్ రమేష్ వర్ల మహేశ్వరరావు, దార్లోతి చందర్ ఎంపీటీసీ తిమ్మరావు పేట, ఈసం అరుణ ఎట్టి తులసి, భూక్యా జగ్గయ్య, దారావత్ సక్రం, తేజావాత్ లాల్ సింగ్, గుగులోథ్ శాంతి, భానోత్ సురేష్, అజ్మీరా వీరన్న BRS మాజీ మండల ప్రధాన కార్యదర్శి, భనోత్ వెంకటయ్య నాయక్ BSP MLA contest candet వైరా, భాణోత్ బాలు నాయక్ LIVE జిల్లా వేదిక ఇంచార్జి, చాగంటి కోటశ్వరరావు మాజీ సొసైటీ వైస్ చైర్మన్, భానోత్ మదన్ BRS , భానోథ్ భావ్ సింగ్ మాజీ వార్డ్ మెంబర్, వాంకోడోత్ శివ మాజీ విద్యా కమిటీ చైర్మన్, భానొథ్ కృష్ణ మాజీ విద్యా కమిటీ వైస్ చైర్మన్ భానోత రమేష్ మాజీ కో-ఆప్షన్ మెంబర్, మాలోత్ బాలు BRS తదితరులు బీజేపీ లో చేరిన వారిలో ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి తాండ్ర వినోద్ రావును
# గెలిపించాలని 26,37,18, డివిజన్లో ఇంటింటి ప్రచారం







**ఖమ్మం సూర్య బ్యూరో**

ఖమ్మం పార్లమెంటరీ ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావు ని గెలిపించాలని వారి సతీమణి శ్రీమతి తాండ్రవినీల లక్ష్మి 26,37,18, డివిజన్లో ఇంటింటికి , వ్యాపార సంస్థలలో వీధి వ్యాపార వద్ద శ్రీ తాండ్ర వినోద్ రావు వారి కమలం గుర్తు మీద ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగినది . ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ రాష్ట్రంలో ఈరోజు ఏర్పడిన వైకుంఠధామాలు , పల్లె ప్రకృతి , వనాలు రైతు ధామాలు ఇవి మన కళ్ళకు కనపడుతున్న తెలంగాణకు మోడీ ఏమీ చేయలేదు అని అనడం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కనబడటం లేదా అని తెలియకపోతే తెలిసి మాట్లాడుకోవాలని హితువు పలకటం జరిగినది . ప్రధానమంత్రి మన కాజీపేటకు మన రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేశారని ములుగు లో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విద్యాలయం ఏర్పాటు చేశారని రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరించి తెలంగాణ రైతులకు ఎరువులు సమృద్ధిగా ఎరువులు అందిస్తున్నారని పసుపు బోర్డు ఏర్పాటు చేసి తెలంగాణ రైతుల తీరని కోరిక తీర్చారని తెలంగాణలో 2500 జాతీయ రహదారులు నిర్మాణం చేశారని విమానాశ్రయం విమానాశ్రయం స్థాయిలో తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లు ఆధునీకరిస్తున్నారని వరంగల్ వేయి స్తంభాల గుడి మండపం పునర్నిర్మాణం చేస్తున్నారని ఇన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్న వికసిత్భారత్ కాదా అని ఇంకా అబద్ధాల మోసాలతో ప్రజలను మోసం చేయొద్దని రాష్ట్రంలో మీరు గెలిచిన సాధించేది ఏదీ లేదని అవినీతికి కుంభకోణాలకు మీ కాంగ్రెస్ పార్టీ నే మూలమని మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి హితవు పలకటం జరిగినది . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి మందా సరస్వతి , హక్కుల మురళి , సోడె ధర్మేందర్ , పసుమర్తి సంతోష్ , శివరాంభట్ల , రాజేశ్వరరావు , గుర్రాల నాగేంద్ర , స్టడీ సర్కిల్ నరసింహారావు , ఎస్కే జానీ , ఆదంబి , శ్రీకాకుళం శ్రీ లక్ష్మి , ఎలమద్ది ఉషశ్రీ , బందడి మనీషా , సూరిశెట్టి పద్మావతి , మల్లేశ్వరి , నాగలక్ష్మి , పార్థి వైశాలి , మారుతి విశాలి మరియు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది .

# మీ ఊరి రైతు బిడ్డను ఆశీర్వదించండి

**-నేనేంటో మీకు తెలుసు, - సేవ తో రుణం తీర్చుకుంటా**
**-ఎంతో అభివృద్ధి చేశా, - మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి**
**- నా జీవితం తెరిచిన పుస్తకం**
**-ఖమ్మం సప్తపది లో బలపాల గ్రామస్తుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు**





**ఖమ్మం, సూర్య బ్యూరో మే 05 :**
మీ మధ్య పుట్టి పెరిగాను...నేనేంటో మీకు తెలుసు..మీ ఆత్మీయతను మర్చిపోలేను.. మీ రుణం సేవ ద్వారా తీర్చుకుంటున్నాను..ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తనకు సహకరించి మీ రైతు బిడ్డను మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని సప్తపది ఫంక్షన్ హాలులో బలపాల గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం జరిగింది. నామ పాల్గొని, వారితో మామేకమై ఆత్మీయతను, తీపి గుర్తులను, గత స్మృతులను వారితో పెనవేసుకున్న అనుభూతులను పంచుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి, తన విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు. బలపాల రైతు బిడ్డగా 25 ఏళ్ల తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. దేశంలో ఏ ఎంపీ కి దక్కని గౌరవం తనకు దక్కిందని చెప్పారు. పార్లమెంట్ కు అత్యధిక రోజులు హాజరై, ఎక్కువ ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్ గా అరుదైన గుర్తింపు పొంది బలపాల, ఖమ్మం జిల్లా ఖ్యాతిని దేశం నలు మూలల వ్యాపింప జేశానని తెలిపారు. రెండు సార్లు ఎంపీ గా ఎంతో అభివృద్ధి చేశానని, మళ్లీ ఒకసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. జిల్లా లో జాతీయ రహదారుల వెనుక తన ముద్ర ఉందని తెలిపారు. రూ 8వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను జిల్లాకు తీసుకువచ్చానని తెలిపారు. అలివికాని హామీలతో ప్రజల్ని మోసగించిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పి, తనను గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని కోరారు.విలువైన ఓటును సక్రమంగా వినియోగించుకుని, బీఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నుకుంటే పార్లమెంట్ లో బలంగా గళం వినిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాలో ఉంటున్న బలపాల గ్రామస్తులుతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు









, ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ కన్వీనర్ జి. వీరభద్రం, భాగం కోటేశ్వరరావు,నామ సైదులు, దేవరపల్లి ఏకాంబంరావు, ముండ్ల రమేష్, నెల్లూరి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వాకర్స్‌తో మాటామంతి**
కారు గుర్తుకు ఓటేసి తనకు మద్దతు ఇవ్వాలని ఖమ్మం పార్లమెంట్ బీ.ఆర్.యస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కోరారు. ఆదివారం ఉదయం ఖమ్మం టౌన్ లోని రాపర్తి నగర్ బీసీ కాలనీ గ్రౌండ్ లో మార్నింగ్ వాక్ లో భాగంగా పలువురు వాకర్స్ ని కలసి కారు గుర్తుపై ఓటేసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పని చేశానని, ఖమ్మం ప్రజల సంక్షేమం, జిల్లా అభివృద్దే తన ధ్యేయం అన్నారు .ఆయన వెంట కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత సహ పలువురు నాయకులు ఉన్నారు.

**మీ బాగు కోరే నామనే గెలిపించండి**





మీలో ఒకడిగా ..మీ వాడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ నిత్యం మీ బాగు కోరుకునే బీఆర్ ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నామ నాగేశ్వరరావు తనయుడు నామ పృధ్వి తేజ అన్నారు.ఆదివారం ఆయన రఘునాధపాలెం మండలం చింతగుర్తి లో నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్క ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓట్లు అభ్యర్థించగా ఓటర్లు నుంచి మంచి స్పందన లభించింది. నామ కే ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపిస్తామని ప్రతి ఒక్కరూ చెప్పారు.. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మెంటెమ్ రామారావు,తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఇవిఎం ల కమీషనింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎం, వివిప్యాట్ల కమీషనింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ల కనెక్షన్లపై, కమీషనింగ్ ప్రక్రియలో చేయాల్సిన, చేయకూడని పనుల విషయమై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. బ్యాలెట్ యూనిట్ లోని బ్యాలెట్ స్క్రీన్ తెరచి, బ్యాలెట్ పత్రాల కూర్పు సక్రమంగా చేపట్టి, బ్యాలెట్ స్క్రీన్ ని అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ లో అవసరమగు సంఖ్య వరకు అభ్యర్థుల, నోటా తో సహ అన్ మాస్క్ చేయాలన్నారు. థ%శీ%బ్ వీల్ ను మొదటి బ్యాలెట్ యూనిట్ కి బీయు-1 గా, రెండో దానికి బీయు-2గా, మూడో బ్యాలెట్ యూనిట్ కి బీయు-3గా సెట్ చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ ఔటర్ కవర్ ని పింక్ పేపర్ సీల్, అడ్రస్ ట్యాగ్ లతో సీల్





చేయాలన్నారు. కంట్రోల్ యూనిట్ లో కొత్త పవర్ ప్యాక్ ని పవర్ ప్యాక్ కాంపార్టుమెంట్ లో పెట్టి, అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. వివిప్యాట్ లో కొత్త పేపర్ రోల్ ని పేపర్ రోల్ కాంపార్టుమెంట్ లో, కొత్త పవర్ ప్యాక్ ని పవర్ ప్యాక్ కాంపార్టుమెంట్ లో అమర్చాలన్నారు. వివిప్యాట్ లో సీరియల్ నెంబర్, అభ్యర్థి పేరు, సింబల్ ని సింబల్ లోడింగ్ యూనిట్ తో లోడ్ చేయాలన్నారు. వివిప్యాట్ పేపర్ రోల్ కాంపార్టుమెంట్ ను అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సంతకాల పింక్ పేపర్ సీల్ లను వాడాలన్నారు. అడ్రస్ ట్యాగ్ నెంబరింగ్ చెక్ చేసుకోవాలన్నారు. పేపర్ సీల్లు సరిచూసుకోవాలన్నారు. కమీషనింగ్ కి హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులను కమీషనింగ్ ప్రక్రియను గమనించాలన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి, కమీషనింగ్ హాల్ వరకు సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. రిజర్వ్ పోలింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 36 టేబుళ్లు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లో 29 టేబుళ్లు ఏర్పాటుచేసి, కమీషనింగ్ ప్రక్రియ చేపట్టినట్లు, సోమవారం లోగా ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ సురభి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి మే 5)తహసీల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ చీమల శేఖర్%-%మమతల చిన్నారి శాశ్విత అన్నప్రాసన వేడుకకు పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరైనారు.చీమలవారిగూడెంలో జరిగిన వేడుకలో పాల్గొన్న నేతలు చిన్నారి శాశ్విత ను ఆశీర్వదించారు. చిన్నారిని ఆశీర్వదించిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సంత ఆలయమాజీ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు సొసైటీ డైరక్టర్ దేగల ఉపేందర్,తోగరు శ్రీను,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏపూరి లక్ష్మీనారాయణ, కోశాధికారి పాలిక శ్రీనివాస్, జర్నలిస్టులు ముక్కా వెంకటేశ్వర్లు, గుడెల్లి శ్రీనివాస్, దారావత్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.



# విగత జీవుడై కనిపించిన తప్పిపోయిన వ్యక్తి



### -వద్దదెబ్బకు గురై భూక్యా రాము మృతి
### -మూడు రోజులకి మృత దేహం లభ్యం
### - మృతదేహాన్నిసందర్శించిన ఎమ్మెల్యే రాఘమయి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ వడదెబ్బకు గురై మృతి చెందిన వ్యక్తి మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతినితెలియజేశారు.గత శుక్రవారం తప్పిపోయిన భూక్యా రాము ఆదివారం వియ్యం బంజర శివారు ప్రాంతంలో విగత జీవుడై కనిపించాడు. పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండా గ్రామానికి చెందిన దివ్యాంగుడు భూక్యా రాము(50) శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ కి చూడడానికి వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్లేందుకు సప్తపది ఫంక్షన్ హాల్ వెనక పొలాల్లో నుండి అడ్డ దారిలో నడుచుకుంటూ వెళుతుండగా వడదెబ్బకు గురై చిట్లూరి సత్యనారాయణ పొలంలో మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం మీటింగ్ చూసి వస్తానని చెప్పి వెళ్లిన మృతుడు రాము తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో, వివిం బంజర చుట్టుపక్కల వెతికి ఆరా తీశారు. ఆచూకీ తెలియకపోవడంతో ప్రాథమిక మాధ్యమాల్లో ఆచూకీకి ప్రసారం చేశారు. ఆదివారం ఉదయం అటువైపుగా వెళ్ళిన కొందరు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వివిం బంజర్ పోలీసులు ఘటనా స్థలికి



చేరుకొని పరిశీలించి మూడవ తేదీ శు క్రవా రం తప్పిపోయిన భూక్యా రాముగా గుర్తిం చారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. క్షేమంగా ఇంటికి తిరిగి వస్తాడు అనుకున్నా కుటు ంబ సభ్యులు కుటుంబ పెద్ద విగత జీవుడై కనిపించడంతో కన్నీరు మున్నీరుగా విలపి స్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్యాల్యే రాగామయి ఘటన స్థలికి చేరుకొని సందర్శించి పేదవాడైన మృతుని కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించి తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో వివిం బంజర్ ఎస్సై కే. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

---

# కాంగ్రెస్ గూటికి 60 కుటుంబాలు

### - యాతాలకుంటలో బి.ఆర్.ఎస్ కు బిగ్ షాక్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని యాతాల కుంట గ్రామంలో 60 కుటుంబాలు కాంగ్రెస్ గూటిలోకి చేరాయి. బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన 60 కుటుంబాలు ఆ పార్టీ కు రాజీనామా చేసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరు పార్టీ కోసం కలిసి కట్టుగా పనిచేసి గ్రామంలో మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తాటి మోహన్



రావు,మాజీ ఉపసర్పంచ్ వెచ్చా రాంప్రసాద్, మాజీ పల్లే రామకృష్ణ ,సోసైటీ డైరక్టర్ చింతాల లక్ష్మినారాయణ,గ్రామ నాయకులు రాయల శ్రీకాంత్,తమ్మిన రవి,బట్టు మదుసూదన్ రెడ్డి,తదితర నాయకులున్నారు.

---

# రఘురాంరెడ్డిని గెలిపించాలి

### మేకల మల్లిబాబు యాదవ్, గుమ్మా రోశయ్యపిలుపు

**వైరా.సూర్యమేజర్ న్యూస్:-**

కురుమ యాదవులకు తెలంగాణ ఏర్పడక ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలే నేటి వరకు అమలవుతున్నాయే తప్ప కురుమ యాదవులకు చేసింది ఏమీ లేదని, కురుమ యాదవుల సంక్షేమం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకే పూర్తి మద్దతు పలుకుతున్నామని, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురా%శీ%రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసిబి డైరెక్టర్ అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, పిలుపునిచ్చారు. ఈరోజు వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య అధ్యక్షతన జరిగిన కురుమ యాదవుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు కురుమ యాదవులను గొర్రెల సంఘాలుగా గుర్తించింది, ఫెడరేషన్ ఏర్పాటు చేసింది, ఎన్సీడీసీ నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించింది, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు లక్ష రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించింది, జీవో నెంబర్ 559,1016ద్వారా చెరువులో తట్టు ప్రాంతాలను,చెరువు శిఖం భూములను గొర్రెల మేత వరకు అటవీ ప్రాంతాలను అప్పగించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు కెసిఆర్ కురుమ యాదవులను అభివృద్ధి చేస్తానని, కల్ల బొల్లి మాటలతో ఆశ పెట్టి



మాయమాటలతో మోసం చేసి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కి కంటి తుడుపుగా కొంతమంది కి దేవుని ప్రసాదం లాగా, అది కూడా అధికారులు,అధికార పార్టీ నాయకులు, దళారులతోకుమ్మక్కు అవడం జరిగిందని, పేరుకు లక్ష రూపాయలు కాని ఇచ్చింది ఎంత అని విమర్శించారు. ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని గెలిపించి మన సత్తా చూపించాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి కృష్ణయ్య , బోళ్ళ గంగారావు , మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ ఇమ్మడి రామారావు, తోటకూర గోపి వాడపల్లి రామారావు, జవాజి నాగరాజు చంగల పరశురాం, నల్లగొర్ల భరత్, మూడుమంతుల గోపి, దొంత బోయిన కిషోర్ రాచబంటి రామకృష్ణ, రాచబంటి నాగరాజు వాకదాని బాబురావు, జవ్వాజి ఆంజనేయరావు జవాజ నరసింహారావు, రాచబంటి విశ్వనాథం కూరాకుల వెంకయ్య, గుమ్మ వెంకటేశ్వర్లు గుమ్మా నాగేశ్వరరావు, చిలక పిచ్చయ్య సంపసాల శ్రీను మేకల మధు తదితరులు పాల్గొన్నారు.

---

# మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కి బుద్ధిచెప్పండి..నామ



**కొణిజర్ల,సూర్య (మేజర్ న్యూస్)..**

ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జరగ బోవు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బి ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ.నాగేశ్వరావు అన్నారు.ఆయన విజయాన్ని కాంక్షిస్తూ మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భ ంగా అభ్యర్థి నామ,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,వైరా నియోజక వర్గ ఇంచార్జి ఆర్ జేసీ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ...ఆరు గ్యారంటీల ,420 హామీలతో ప్రజలను మోసం చేసి అసెంబ్లీలో గెలిచారని,గడిచిన 4నెలలో కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వాపై వ్యతిరేకం వచ్చిందన్నారు.రైతు బంధు,కళ్యాణ లక్ష్మి, తులం బంగారం,మహాలక్ష్మి ఈ పథకాలు ఏమైపోయాయు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.13వ తేదీన జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేస్తున్న తన కారుగుర్తుపై ఓట్లు వేయాలని కోరారు.మాజీ ఎం ఎల్ ఏ మదన్ లాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో,డిసిసిబి బ్యాంక్ మాజీ అధ్యక్షులు కూరాకుల. నాగభూషణం,జడ్పిటిసి పోట్ల.కవిత,జిల్లా నాయకులు పోట్ల.శ్రీను, దేరంగుల.భ్రమ్మం,దడిపిన్ని.రామారావు,బాబు,చల్లా.మోహన్ రావు, పాముల. వెంకటేశ్వర్లు, కిలారు.కిరణ్, చిన్నపుల్లయ్య, చిరంజీవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కారేపల్లి మండలంలో వడగడ్ల బీభత్సం

### -నేల కూలిన కరెంట్ స్తంభాలు
### -పిడుగుపాటుతో ఇద్దరికి గాయాలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే 5)మండలంలో ఆదివారం వడగండ్ల వాన బీభత్సాన్ని సృష్టించింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్లవాన పడిరది. రోడ్ల మీద వడగండ్ల రాళ్లు పడుతుండటం వాహనాలను పక్కకు నిలివేశారు.రేగులగూడెం సమీపంలో గ్రామానికి,వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా అయ్యే విద్యుత్ స్తంభాలు గాలికి నెలకూలాయి. రోడ్డు పక్కన విద్యుత్ స్తంభం పడిపోవటంతో రోడ్డుపై విద్యుత్ వైర్లు పడి పోయి నాల్గు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జమాల్లపల్లి సమీపంలో చేనులో పని చేస్తుండ పిడుగుపాటు గురై పేరుపల్లికి చెందిన తెలగొర్ల భద్రి, మరోకరికి గాయాల్కెనాయి. వారిని అసుపత్రికి తరలించారు. కారేపల్లి వడగండ్ల వానలో వానరాళ్లను సేకరించటానికి పిల్లలు పోటీలు పడ్డారు. అరగంట సేపు వడగండ్ల వాన పడటంతో మామిడి తోటలలో కాయలు నేలపాల్కెనాయి.



# అంబులెన్స్,మోటార్ సైకిల్ ఢీ

### -ఇద్దరి గాయాలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే 5) మండలంలోని ప్రయివేటు అంబులెన్స్ ఎదురుగా వస్తున్న మోటర్ సైకిల్‌ను ఢీ కొన్న ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు గాయపడిన ఘటన కారేపల్లి మండలం పోలంపల్లి బ్కెపాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగింది. స్థానికులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లందు నుండి ప్రయివేటు అంబులెన్స్ కారేపల్లి వైపు వస్తుంది. ఇల్లందు వైపు మోటర్ సైకిల్‌పై ఇద్దరు వ్యక్తులు వెళ్తున్నారు. ఈక్రమంలో పోలంపల్లి బ్కెపాస్ రోడ్ సమీపంలోని మూలమలుపు వద్ద ఎదురుగా వచ్చి ఢీ కొన్నాయి.ఈప్రమాదంలో మోటర్ సైకిల్‌పై వస్తున్న లకావత్ రాజేష్,లాకావత్ రమేష్ లకు గాయాలు కాగా వారిని ఖమ్మం అసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

## కాంగ్రెస్ గూటికి వైరా జెడ్పీటీసీ, ఎంపీపీ

### - ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి సమక్షంలో గొల్లపూడిలో వంద కుటుంబాల చేరిక

### - వైరా మండలంలో బీఆర్ఎస్ కు పెద్ద షాక్






**వైరా:సూర్య మేజర్ న్యూస్....**

బీఆర్ఎస్ పార్టీకి వైరా మండలంలో కోలుకోలేని దెబ్బ తగిలింది. జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, ఎంపీపీ వేల్పుల పావని బీఆర్ఎస్ ను వీడారు. ఆదివారం గొల్లపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఇంకా కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, మాజీ సర్పంచ్ మేడూరి రామారావుతో పాటు వంద కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి.. రఘురాంరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామన్నారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, ధార్నా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు అండగా ఉంటాం

### -ఐఎన్ టీయూసీ ఆత్మీయ సమ్మేళనంలో రఘురాం రెడ్డి




**ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్....**

ఆటో కార్మికులందరికీ ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఎస్ఆర్ కన్వెన్షన్ లో సంఘం ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ప్రసంగించారు. రాయితీలు అందేలా చూస్తామని, సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు. అందరూ తమ గ్రామాల్లో కాంగ్రెస్ తరఫున విస్తృత ప్రచారం చేయాలని, భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎన్నికలు ముగిశాక.. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్ళు మంజూరు చేయిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, ఐఎన్ టీయుసీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, వివిధ అడ్డాల నుంచి ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ నేతృత్వంలోనే సంక్షేమ పాలన సాధ్యం

### – శ్రీదేవి నర్సింగ్ హోం ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి



**ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్....**

ఎలాంటి మత విద్వేషాలు లేకుండా ప్రజలందరికీ సంక్షేమ పాలన అందించడం రాహుల్ గాంధీ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎన్ఎస్ టీ రోడ్డు శ్రీదేవి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఇక్కడికి విచ్చేసిన స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, మేధావులను ఉద్దేశించి రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకు నేందుకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందరూ హస్తం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో




గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, మక్కా శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కంట కన్నీరు

### -రైతులను నిండా ముంచిన అకాల వర్షం.
### - పెనుబల్లి మండలంలో ఈదుర గాలులతో కూడిన వర్షం
### -నేలరాలిన వందల ఎకరాల మామిడి పంట.
### - కల్లాల్లో తడిసి ముద్దైన ధాన్యం.
### - నోటి కందిన పంట నేలపాలు
### - తీవ్రంగా నష్టపోయిన లింగగూడెం, గట్టుగూడెం, గౌరారం రైతులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

అకాల వర్షం రైతుల కంట కన్నీరు మిగిల్చింది. పెనుబల్లి మండలంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం బీభత్సాన్ని సృష్టించింది. అకాల వర్షం ఈదురు గాలులు రైతులను నిండా ముంచింది. పెనుబల్లి మండలంలో ఈదుర గాలులతో కూడిన అకాల వర్షానికి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. లింగగూడెం, గట్టుగూడెం, గౌరారం రెవెన్యూ పరిధిలోని సుమారు 1500 ఎకరాలలో మామిడి పంట నేల రాలింది. 400 ఎకరాల్లో పండిన వరి పంట సుమారు 25 లారీల ధాన్యం కల్లాల్లో తడిసి ముద్దయింది. నోటి కందిన మామిడి పంట ప్రకృతి వైపరీత్యానికి నేల రాలి కళ్ళల్లో ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతులు లబోదిబో మంటున్నారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి పండించిన ధాన్యం, మామిడిపంట ఈదురు గాలులకు, వర్షానికి నేలపాలు అవడంతో ఒక్క క్షణంలో లక్షల్లో నష్టపోయామని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లింగగూడెం పరిధిలోని గాలి బీభత్సానికి పలుచోట్ల మామిడి చెట్లు, కొమ్మలు విరిగి పోయి మామిడి రైతుల నష్టం వాటిల్లింది. పలుచోట్ల కరెంటు స్తంభాలు విరిగిపోయాయి.







ఈదురు గాలితో కూడిన వర్షంతో వడగండ్ల వానతో వందల ఎకరాల మామిడి నేరాలు నేల రాలిపోయి ధాన్యం తడిసి ముద్దయి తీవ్ర నష్ట వాటిల్లిందని రైతులు చీకటి రామారావు, దారా నరసింహారావు, దారా అప్పారావు, ధారా వెంకట కృష్ణారావు, మిట్టపల్లి పాండురంగారావు, ఏటుకూరి వెంకట అప్పారావు, సత్యనారాయణ, గుర్రం ప్రసాద్, గుర్రంభద్రారావు, నాగు బండి వెంకటేశ్వర్లు ఇతర రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తమను ఆదుకోవాలని నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ముజ్జుగూడెంలో ప్రసాద్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

**నేలకొండపల్లి:సూర్య మేజర్ న్యూస్....**

మండలంలోని ముజ్జుగూడెం గ్రామానికి చెందిన 25 బీఆర్ఎస్ కుటుంబాల వారు సీనియర్ నాయకులు వేగినాటి లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఆదివారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే లక్ష్యంతో అంతా హస్తం గుర్తుపై




ఓటేయాలని కోరారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో గంధం నాగరాజు, సీమ విజయ్, సీమ బాబు, భాస్కర్, మోకాలు రాములు, యాతాకుల రాజా, శ్రీనివాసరావు, నారాయణ, గోవిందు, నాగేంద్ర తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలి కూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్-142 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ. ఖాజామోయినుద్దీన్ కు ఘననివాళి




**-ఖాజామోయినుద్దీన్ మృతి విద్యుత్ కార్మికులకు తీరని లోటు**

**-సంతాప సభలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.రామారావు వెల్లడి**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 142) ఫౌండర్,రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఖాజా మోయినుద్దీన్ ఇటీవల మృతి చెందడంపై యావత్తు విద్యుత్ కార్మికులకు తీరని లోటు అని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.రామారావు అన్నారు. హైదరాబాద్ విద్యుత్ సౌదా లో ఫోర్మెన్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి ఖాజా మొయినుద్దీన్ హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటూ గత నెల 29న హఠాత్తుగా మరణించారు. ఆయన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142) కు రాష్ట్ర అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆదివారం (హెచ్ 142 )కేటీపీయస్ ఏ కాలనీలోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.రామారావు, ఖాజామోయినుద్దీన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల పక్షాన ఎన్నో సమస్యలపై రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేశారని వారి మృతి (హెచ్142) యూనియన్‌కు తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి చిరకాల స్నేహితులు ఎస్ దుర్గాప్రసాద్ ఏవో ఆడిట్ కెటీపియస్,మాజీ కార్మిక నాయకులు బొల్లెపల్లి కృష్ణమూర్తి మరియు డి సత్యరాజ్ స్టీవెన్ వెంపటి వెంకటేశ్వర్లు షేక్ సయ్యద్ ఎం శివరాం,వెంపటి అనిల్,ఎర్రగడ్డ ప్రసాద్, వేణు,గోపయ్య, తొల్లెం కోటేశ్వరరావు,నాగేందర్, ప్రకాష్, చిన్న శీను తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్ల వానకి నష్టపోయిన వరి రైతులు



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-శనివారం సాయంత్రం ఒక్కసారిగా వచ్చిన ఈదురు గాలి వడగళ్ల వానకు వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పైళ్లు ఒక్కసారిగా వచ్చిన వడగళ్ల వానకు చేతికొచ్చిన వరి కంకులు పూర్తిగా నేల రాలాయి దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి చెందిన అచ్చెన వెంకటేశ్వర్లు పది ఎకరాలు కౌలుకు తీసుకుని వరి పంటను వేశాడు. శనివారం వరి కోతకు రావడంతో వరి కోత ప్రారంభించాడు. సుమారు మూడు ఎకరాలు కోసేసరికి ఒక్కసారి వచ్చిన గాలి దుమారం వడగళ్ల వాన వల్ల. చేతికొచ్చిన వరి కంకులు పూర్తిగా నేల రాలాయి దీంతో కవులు రైతు ఆందోళన చెందుతున్నాడు. సుమారు పది ఎకరాలకు రెండు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టానని రైతు వాపోయాడు. అసలే వర్షాలు లేక అంతంత మాత్రమే పండిన పంట అకాల వర్షం వల్ల పూర్తిగా నష్టపోయానని ప్రభుత్వమే తనను ఆదుకోవాలని వేడుకున్నాడు.

## ఫాసిస్టు బిజెపి, మిత్రపక్షాలను ఓడించండి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- న్యూడెమోక్రసీ తరఫున మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోకాళ్ళ మురళీకృష్ణ కుంద గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, దేశ ప్రజల సమస్యలను పరిష్కారాన్ని విస్మరించి హిందుత్వం మతోన్మాద చర్యలకు పాల్పడుతున్న బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలనిన్యూడెమోక్రసీ ఇరు పార్టీల నాయకులు బానోత్ ఉక్లా, కల్తి వెంకటేశ్వర్లు ఓటర్లకు ఆదివారం పిలుపునిచ్చారు. టేకులపల్లి మండలకేంద్రంలో న్యూడెమోక్రసీ రెండు పార్టీల మండల స్థాయి కార్యకర్తల సమావేశం భూక్యా హర్జ అధ్యక్షతన నాయకులు మాట్లాడారు .మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తవుతుందని దేశ ప్రజల మౌలిక సమస్య లేవి పరిష్కరించకుండా విఫలం చెందారనిఅన్నారు. నిత్యావసర సరుకులు ధరలు అంతు లేకుండా పెరిగిపోయాయని, పెట్రోలు, డీజిల్,గ్యాసు ధరలు అధికంగా పెరిగిపోయాయని అన్నారు.రానున్న ఐదేళ్ల కాలంలో దేశాలు 82 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తామని నిస్సిగ్గుగా మోడీ ప్రకటిస్తున్నారని ,ఇది దేశ దుర్భర దారిద్ర పరిస్థితికి, మోడీ ప్రభుత్వ దౌర్భాగ్య పాలనకు నిదర్శనం అన్నారు.ప్రపంచ గణాంకాలు ఆకలి,నిరుద్యోగం, స్వేచ్ఛ,స్వాతంత్రాల హరింపు లెక్కలు దిగజారి పోయాయని వారు అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన మోడీ బిజెపి దాని అమలు చేయకపోగా కోట్లాదిమంది ఉద్యోగాలు పీకారని,గనులను ఖనిజ సంపదలను,వనరులను పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని చివరికి పంట భూములు అడవులను సైతం వదిలిపెట్టకుండా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ నాయకులు నర్సింగ్, దారావత్. వెంకన్న,ఎట్టి నరసింహారావు,రామచందర్, రామస్వామి, తోటకూరి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను ఆశీర్వదించండి

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం బిజెపి పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కు ఓటు వేసి ఆశీర్వదించాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండల పరిధిలోని ఇమ్మడి రామయ్య బంజర గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా వెనుకబాటుకు గురైన ఖమ్మం జిల్లా లో తాండ్ర వినోద్ రావు విజయంతో అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలో బిజెపి గెలవబోతుందని జ్యోస్యం చెప్పారు. ఇక్కడ కూడా తాండ్ర వినోద్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతిరావు, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు మరకల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగా సత్యనారాయణ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు భుక్య రాంపండు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పోలోజు వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ బిజెపి మోసపూరిత వాగ్దానాలకు మరో మారు మోసపోకండి

**-పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్, బిజెపి అధికారంలోకి వస్తే అభివృద్ధికి అవరోధమే**

**-మాజీ శాసనసభ్యులు అధ్యక్షులు రేగా కాంతారావు.**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - కాంగ్రెస్ బిజెపి మోసపూరిత వాగ్దానాలకు మరో మారు మోసపోకుండని టిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మైలారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి కానీ కాంగ్రెస్ కానీ ఓటు వేస్తే తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో జరిగిన అభివృద్ధికి ఏర్పడుతుందన్నారు. బంగారు తెలంగాణ ఏర్పాటు కై టీఆర్ఎస్ ప్రభుత్వం పడిన కష్టమంతా వృధాగా పోతుందని శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మోసపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు నేటికీ పూర్తిస్థాయిలో ప్రజలకు అందడం లేదని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఏమి వరగలేదని అన్నారు. కనుక ప్రజలు ఆలోచన చేయాలని ఈ పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నిలిచిన మాలోత్ కవితను మరో మారు ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి భవాని శంకర్, జెడ్పీటిసి హనుమంతరావు, వట్టం రాంబాబు, ఎంపీపీ మంజు భార్గవి, టిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వాయం నరసింహారావు, షేక్ బాబా, మండల నాయకులు ఎండి ఖయ్యూం, నరెడ్ల ప్రవీణ్, ఎండి ఆదం లక్ష్మయ్య, వెంకన్న, టిఆర్ఎస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురంఆదివాసీలను వెంటనే ఆదుకోవాలి



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)– సీతారాంపురంఆదివాసీలను వెంటనే ఆదుకోవాలని సిపిఎం పార్టీ నాయకులూ కోరారు. ఆదివారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వరరావు దంతలబోర ఎస్సీ కాలనీ పంచాయతీ శివారు గ్రామం సీతారాంపురం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈనెల 4తేదీన న సాయంత్రం ఐదు గంటల సమయంలో గాలి దుమారం వచ్చి గ్రామంలో సుమారు 20 ఇళ్లు పై కప్పులు పెంకులు, పైకప్పు రేకులు మొత్తం నేలమట్టం అయినాయని ఆ సమయంలో గ్రామంలో చెట్టుపై పిడుగు కూడా పడినది సీతారాంపురం గ్రామ ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించినపంట మొత్తం వర్షంలో తడిసి ముద్దయి నాయి కావున నష్టపోయిన ఆదివాసి గిరిజనులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని, గిరిజనులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని, 30 సంవత్సరాల నుండి ఆ గ్రామంలో నివసిస్తున్న వారికి ఓటు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, ఇంటి పన్ను రసీదులు అన్నీ ఉన్నప్పటికీ ఇంకా ఆ గ్రామానికి మౌలిక సదుపాయాలు ప్రభుత్వం వారు అందించడం లేదన్నారు. కావున ఈ సంఘటన దృష్టిలో పెట్టుకొని తక్షణమే వారికి కులధృవీకరణ పత్రాలు కరెంటు రహదారి సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొండబోయినవెంకటేశ్వర్లు మడివి దేవా. సుక్క . ముసకి గంగ. అంజలి. మడవి జోగా తదితరులు పాల్గొన్నారు.

## కారల్ మార్క్స్ కు ఘన నివాళి



చర్ల, సూర్య ( మేజర్ న్యూస్)–సిద్ధాంతకర్త కారల్ మార్క్స్ 204వ జయంతిని మండల కేంద్రంలోని బివిస్ రామయ్య భవన్ లో ఆదివారం సిపిఎం పార్టీ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ ప్రపంచ స్థితిగతులను మార్చిన సిద్ధాంతకర్త కారల్ మార్క్స్ ఆశయాల స్ఫూర్తిగా ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాడాలని పిలుపునిచ్చారు. పెట్టుబడుదారి వ్యవస్థను, శ్రమ దోపిడీ వ్యవస్థను రద్దు చేయడం ద్వారానే శ్రామిక వర్గానికి విముక్తి జరుగుతుందనే కారల్ మార్క్స్ మాటలు ప్రతి కమ్యూనిస్టు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బందెల చంటి, పొడుపుగంటి సమ్మక్క,తాటి నాగమణి,పామర్ బాలాజీ,కారం. నరేష్, దొడ్డి హరినాగ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా బిఆర్ఎస్ నాయకులు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ బూరు గూడెం గ్రామంలో శనివారం కురిసినకాల అకాల వర్షం ఈదురు గాలి దాటికి ఇంటి కప్పు ఎగిరిపోయిన షేక్ హరీఫ్ కుటుంబాన్ని ఆదివారం బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి, గృహ పునర్ నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు వగ్గెల పూజిత, నాయకులు వేముల హరీష్, జూపల్లి కిరణ్, బేతి శివ, షేక్ సుభాని, వద్ది నవీన్, నాగుల్ మీరా, బోయినపల్లి అనిల్, బషీద్, జహీర్, ఆషు, రబ్బాని, నబి, అస్లాం, సుభాని, నజర్, అక్రమ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రఘురాం రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు చల్లా పుల్లయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదల వెంకన్న, రంజా బుచ్చమ్మ,, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిల్లులు చెల్లిస్తున్నా వైర్లు తగిలించుకోక తప్పని పరిస్థితి



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–ఈ ఫోటోలో కనపడుతున్నది చూసి ఇదేదో విద్యుత్ చౌర్యం బాపతు అనుకుంటే మనం పప్పులో కాలేసినట్టే. విషయం ఏమిటంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని నాయకుల కొత్తూరు గ్రామంలో గత కొన్ని నెలల క్రితం నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసేటప్పుడు అక్కడి కరెంటు స్తంభానికి ఉన్న హౌస్ హోల్డ్ కనెక్షన్లకు సంబంధించిన సర్వీస్ వైర్లు విద్యుత్ సిబ్బంది తొలగించారు. ట్రాన్స్ఫార్మర్ అమర్చి హౌస్ హోల్డ్ కనెక్షన్ల వైర్లు స్తంభానికి తగిలించడం మర్చిపోయి హడావిడిగా వెళ్లిపోయారు. దీంతో చేసేదేమీ లేక ఆ వినియోగదారులే ప్రమాదకరమని తెలిసినా తమకున్న పరిజ్ఞానంతో కరెంట్ లైన్ కు సర్వీస్ వైర్ ను తగిలించారు. ఆ తర్వాత విద్యుత్ శాఖ సిబ్బందికి తమ సమస్య గురించి ఎన్నిసార్లు విన్నవించినా చూస్తాం చేస్తామని చెప్పి పట్టించుకోవడంలేదని వినియోగదారులు తెలుపుతున్నారు. విద్యుత్ లైన్ కు వైర్లు తగిలించేటప్పుడు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు. గాలిదుమ్ము వచ్చినప్పుడు విద్యుత్తు లైనుకు తగిలించిన సర్వీస్ వైర్లు ఊడిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమ సమస్యను తీర్చాలని వారు కోరుతున్నారు. ఇందులో కొసమెరుపు ఏమిటంటే ఆ వినియోగదారులు ప్రతినెల క్రమం తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నారు.

## దివ్యాంగ కుటుంబానికి వితరణ




లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ భద్రాద్రి జిల్లా ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో మండలంలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీ ఇందిరా నగర్ కాలనీలోని పంపు బావి రోడ్డు, గీతా ఆశ్రమం దగ్గర నిరుపేద దివ్యాంగ కుటుంబం కర్నాటి కృష్ణ కుమారికు బియ్యం, నిత్యావసర సరుకులు ఆదివారం అందజేశారు. ఎస్ జిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మమ్మద్ ఖాసింల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాకులు మాట్లాడుతూ ఆ ఇంట్లో అందరూ దివ్యాంగులే ఉండడటం ...ముగ్గురు ఆడపిల్లల తండ్రి ఈ మధ్య చనిపోవడంతో అబాగ్యు రాలైన తల్లి, ముగ్గురు ఆడ పిల్లలను పోషించలేక నానా పాట్లు పడుతుంది. వారికి ఉడతా భక్తిగా అండగా నిలిచే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ జిఎఫ్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరిమెహరున్నిసా, ఎస్ జిఎఫ్ జాయింట్ సెక్రటరీ ఎం .జ్యోతిరాణి , అసిస్టెంట్ సెక్రటరీ జరీనా బీ,జిల్లా కమిటీ కార్యవర్గం ప్రతినిధులు అంజలి, కళ్యాణి,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా కారల్ మార్క్స్ జయంతి

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలోని సిపిఐ జిల్లా కార్యాలయం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అధ్యక్షత కారల్ మార్క్స్ 206వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ వేతన బానిసత్వం గుట్టు విప్పి శ్రమ దోపిడీ నుంచి విముక్తి మార్గం చూపి, కొందరు వ్యక్తుల చేతిలో పెత్తనం కాకూడదన్నారు. అందరికీ సమాన అవకాశాలు దక్కాలని కులమత విద్వేషాలకు కాలం చెల్లిందని చాటిన మహానీయుడు కారల్ మార్క్ సిద్ధాంతం మార్గదర్శమని సోషలిస్టు సమాజమే శ్రేయస్కరమని ఆర్థిక అసమానతలు తొలగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. వారితోపాటు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాయకులు శేషయ్య, వంగా వెంకట్, వీరస్వామి, మల్లికార్జున్, రమణమూర్తి, గట్టయ్య, ఉమయాన్, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య మునిగడప పద్మ వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, మహిళా నాయకురాలు రత్నకుమారి, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సమూహ సదస్సు పై దాడి చేసిన మతోన్మాదులను శిక్షించాలి

## -పి డి యస్ యూ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-దేశంలో కవులు,రచయితలు, ప్రజాస్వామ్యవాదులు, కమ్యూనిస్టులు,అంబేద్కర్ వాదులు, ముస్లిం మైనారిటీలపై ఆర్ఎస్ఎస్,బిజెపి అనుబంధ సంఘాలకు చెందిన వారు మతోన్మాద దాడులకు పాల్పడడం దుర్మార్గపు చర్యలని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు పిడియస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం, పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ,ముస్లిం వెల్ఫేర్ కమిటీ కార్యదర్శి గౌస్, నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు ఎట్టి ప్రశాంత్, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు మోతిలాల్, అంబేద్కర్ అధ్యయన ఐక్యవేదిక వ్యవస్థాపకులు మెంతెన ప్రభాకర్ అన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 28 నాడు కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో వైస్ ఛాన్స్ లర్ అనుమతితో ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించుకుంటున్న సమూహ సదస్సుపై దాడి చేయడానికి నిరసనగా పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు యనగంటి వంశీవర్ధన్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడారు.ఏప్రిల్ 28న కాకతీయ యూనివర్సిటీలో సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ ఆధ్వర్యంలో కవులు, రచయితలు రాష్ట్ర సదస్సు నిర్వహించుకుంటుండగా మత ఉన్మాదులు రెచ్చిపోయి సభా ప్రాంగణంలోకి చొరబడి దాడికి పూనుకున్నారని, మహిళా రచయితలను సైతం అనుచిత వ్యాఖ్యానాలతో అవమాన పరుస్తూ దాడి చేయడం దుర్మార్గపు చర్యఅని అన్నారు. ఇది పూర్తిగా బావ ప్రకటన స్వేచ్ఛపై, ప్రజాస్వామ్య హక్కులపై జరిగిన దాడిగా పి డి యస్ యూ నిర్వహించిన సమావేశ వేదిక భావిస్తుంది. బావా జాలంపై స్వేచ్ఛాయిత చర్చలు చేయకుండా దాడులకు పూనుకోవడం సమంజసం కాదని, దేశంలో కలిసిమెలిసి జీవించే లౌకిక ప్రజాస్వామ్య వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ సంస్థలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. మతోన్మాదులు చేసే మూక దాడులను నిరసిస్తూ దేశంలో ఉన్న ప్రగతి శీల శక్తులు ఏకమై పోరాటాల కు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి యాకుబ్ శావళి, ప్రజాపంతా జిల్లా నాయకులు ఆర్ఎస్పి బోసు, ముస్లిం మైనారిటీ యూత్ నాయకులు లాడెన్ గని, అంబేద్కర్ వాదులు మెంతెన కొండలరావు,శ్రీను, బీఎస్పీ జిల్లా నాయకులు రంజిత్, పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్, పి డి యస్ యూ జిల్లా నాయకులు పార్థు,తరుణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సిపి స్వతంత్ర అభ్యర్థి విస్తృత ప్రచారం



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-వైఎస్ఆర్ సిపి స్వతంత్ర అభ్యర్థి షేక్ ఖలీల్ పాషా ఆదివారం చంద్రుగొండ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఎక్కడ అభివృద్ధి జరగలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజల నుంచి మన్ననలు అందుకున్నారు. ముస్లిం లకు 2 శాతం ఉన్న రిజర్వేషన్ 4 శాతానికి పెంచడం జరిగిందన్నారు. ఆయన స్ఫూర్తితో వైయస్ ఆర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. మన గుర్తు ఇంటి కూలర్ అని మీ అమూల్య మైన ఓటు కూలర్ గుర్తు పై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చాంద్ పాషా, యాకూబ్, చంద్ లాల్, సోమ్లా, గణేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను అయోమయానికి గురి చేస్తున్న గెలిచిన కార్మిక సంఘాలు

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-సింగరేణి వ్యాప్తంగా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని కార్మికులకు షిఫ్ట్ టైమింగ్స్ మార్చాలి అనే ప్రతిపాదన చాలా రోజుల నుంచి జాతీయ సంఘాలన్నీ కోరడం జరుగుతూ ఉంది. ఈ విషయంపై ఆదివారం మేనేజ్మెంట్ ద్వారా షిఫ్ట్ టైమింగ్స్ మార్పు స్టేట్మెంట్ అనేది సోషల్ మీడియా ద్వారా కార్మికులందరి కి చేరయడం జరిగింది. కానీ ఈ మార్పు చేసిన సమయం కార్మికులకు ఎటువంటి ఉపయోగకరంగా లేకపోవడమే కాకుండా ఇంకా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఎక్కువ ఉన్నట్టుగా హెచ్ఎంఎస్ యూనియన్ గా మేము భావిస్తున్నామని అన్నారు . గెలిచిన కార్మిక సంఘాలైనటువంటి ఐ ఎన్ టి యు సి ,ఏ ఐ టి యు సి సంఘాలు కార్మికులను అయోమయానికి గురి చేసే విధంగా ఒకరు ఒకలాగా మరొకరు మరొలాగా సోషల్ మీడియాలో ప్రచారాలు చేస్తున్నారు. ఇదేదో వారు సాధించిన పెద్ద ఘనత లాగా దీనితో కార్మికులకు మేలు జరిగే విధంగా ఉందని చట్టాలు తెలియని నాయకులు పలు రకాలుగా మాట్లాడుతున్నారు. దీనిని హెచ్ఎంఎస్ తీవ్రంగా ఖండిస్తూ కార్మికుల గొంతుకు గా నిలిచి వారికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా షిఫ్ట్ టైమింగ్స్ మార్పు అనేది ఐడి యాక్ట్ సెక్షన్ 9 ఏ ప్రకారం ఇది తప్పు ఇన్ టైం మార్చడం ఎవరికీ అధికారం లేదు. ఒకవేళ కార్మికులను వేసవి తాపానికి గురికాకుండా కాపాడాలి అంటే అవుట్ టైం రెడ్యూస్ చేయాలి అంతేగాని కార్మికులకు అయిష్టంగా ఉన్నటువంటి షిఫ్ట్ టైమింగ్స్ ని మార్పు చేసి ఈ రకమైన టైమింగ్స్ గల షిఫ్ట్ లను అమలు చేయడానికి వీలు లేదని హెచ్ఎంఎస్ యాజమాన్యాన్ని కోరుతుంది . టైమింగ్స్ మార్పు చేసి అమలు చేయాలి అంటే గతంలో హెచ్ఎంఎస్ యూనియన్ గెలిచిన ఏరియాలలో ఏ విధంగా అయితే ఏడు నుంచి ఒంటి గంట వరకు మూడు నుంచి పది గంటల వరకు పది నుంచి 6 గంటల వరకు ఏ విధంగా అయితే షిఫ్ట్ టైమింగ్స్ ఉన్నాయో అదేవిధంగా ఇప్పుడు కూడా కార్మికులందరికీ కల్పించి కార్మికులను వడదెబ్బకు గురికాకుండా చూడాలని హెచ్ఎంఎస్ యూనియన్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు కోరారు .




# మతోన్మాద పాసిస్ట్ బిజెపి మిత్రపక్షాలను ఓడించండి

**- లౌకిక ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడదాం.**

**- కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ**



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద పాసిస్ట్ బిజెపి మిత్రపక్షాలను ఓడించి,లౌకిక ప్రజాతంత్ర హక్కుల కోసం ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు.ఆదివారం లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల పంచాయతీ స్థాయి ఎన్నికల జనరల్ బడి గట్టు మళ గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి గుగులోత్ రామచందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 13వ తారీఖున జరగబోయే 18 వ లోక్సభ కు ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ ఎన్నికల్లో బిజెపి మళ్లీ అధికారంలో రావడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నదని, గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి నేడు తిరిగి అధికారం రావడానికి ప్రయత్నిస్తున్న బిజెపిని దాని మిత్రపక్షలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలు ఎన్డీఏ కూటమి అభివృద్ధిని నీతివంతమైన పాలన ఇస్తామని ఊదరగొట్టి అధికారంలోకి వచ్చిందని వచ్చిన దగ్గర నుండి కార్పొరేట్ వర్గాలసేవలలో తరించిందని,నూతన ఆర్థిక విధానాలను ప్రపంచీకరణ విధానాలను మరింత వేగవంతం చేసి అమలు జరిపిందని దేశభక్తి ముసుగు ధరించి ప్రచారం చేసుకున్నదని, కానీ దేశ ముఖ్య వనరులు ఇంధనం నౌకాశ్రయాలు విమానయనం సహజ నిక్షేపాలు ఖనిజాలన్నిటిని దేశ విదేశీ కార్పొరేట్ వర్గాలకు కారు చౌకగా కట్టబెట్టిందని విమర్శించారు.పబ్లిక్ సెక్టార్ను ధ్వంసం చేసిందని చిన్న పరిశ్రమలను మోసం చేసిందని రెండో దప అధికారంలోకి వచ్చాక ఈ దూకుడును మరింత పెంచిందని, తన ఆర్ఎస్ఎస్ ఎజెండా ద్వారా ఉమ్మడి సివిల్ కోడ్ చట్టం కాశ్మీర్లో 370 ఆర్టికల్, అయోధ్యలో రామాలయం ఇత్యాది తన మైనారిటీ మత వ్యతిరేక ఎజెండాను అమలు జరిపిందని, దేశంలో ప్రజల సమైక్యత సహజీవనాన్ని దెబ్బతీస్తూ విభజనను విద్వేషాలను పెద్ద ఎత్తున పెంచి పోషించిందని, మరోవైపు లాభాలలో ఉన్న ఎల్ఐసి లాంటి సంస్థలను బ్యాంకులను రైల్వేలను ప్రైవేటీకరించిందని, దేశంలో ఉన్న అశేష ప్రజానీకానికి ఇచ్చిన వాగ్దానాలను అమలు జరపకుండా ప్రశ్నించే వారిపై ప్రజా ఉద్యమాలపై హక్కులపై తీవ్ర అణిచివేత కొనసాగించిందని,ఎదురు తిరిగిన మేధావులపై ఉప చట్టాలు మోపి జైలుకు పంపించిందని, పాత్రికేయ స్వేచ్ఛ లేకుండా అనేక మందిని అణిచివేసిందని, ఈ రకమైన అప్రికటిత ఎమర్జెన్సీని దేశంలో కొనసాగిస్తున్నదని ఆరోపించారు. బిజెపి చర్యలను వ్యతిరేకిస్తూ మేధావులు విద్యావంతులు ప్రతిపక్షాలు వామపక్షాలు ఐక్యంగా ఈ ఎన్నికల్లో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ జనరల్ బాడీ లో పార్టీ జిల్లా నాయకులు ఆజాద్ ,మిదుదుల రాజశేఖర్ మంగీలాల్ లక్ష్మి సీతమ్మ వీరనాగులు రామారావు తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు .

# రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలు ఇద్దరూ మృతి....




లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మండలం లోని అని శెట్టిపల్లి గ్రామం వద్ద రోడ్డు దాటే క్రమంలో ఓ లారీ ఢీ కొట్టిన సంఘటనలో భార్యాభర్తలు ఇద్దరూ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.పాల్వంచ మండలం మంచి కంటి నగర్ కి చెందిన. కుంపటి సామేలు..57. కుంపటి పద్మ.45. భార్యాభర్తలు ఇద్దరూ టీవీఎస్ బండిపై అనిశెట్టిపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు దాటేందుకు ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఓ టిప్పర్ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో భార్య అక్కడికక్కడే మృతి చెందింది. భర్త సామేలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సామేలు మృతి చెందాడు. ఒక ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరూ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల్లో విషాదఛాయలు అమలుకున్నాయి. పాల్వంచలోని దమ్మపేట సెంటర్లో సామేలు చెప్పులు కొట్టుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారు ఈ రోడ్డు ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రఘురామిరెడ్డిని గెలిపించండి రాష్ట్ర మైనార్టీ నాయకులు-నయీమ్ ఖురేషి





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం సమావేశం కొత్తగూడెం ఉర్దూ ఘర్ లో ఆదివారం జరిగింది. ముఖ్య కార్యకర్తల సమావేశంలో రఘురామిరెడ్డిని గెలిపించేలా రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నయీమ్ ఖురేషి , మెహమూద్ ఖాన్ మాట్లాడుతూ తాతల కాలం నుండి కాంగ్రెస్ లోనే ఉన్నామని కాంగ్రెస్ లోనే ఉంటామని కొందరు నాయకులు పూటకో పార్టీ మారుతున్నారని ఎద్దేవా చేశారు. స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్, తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ అని నాయకులు గుర్తు చేశారు. ముస్లిం లు ఎవరికీ భయపడరన్నారు.స్వతంత్ర ఉద్యమంలో ముస్లింలు కీలక పాత్ర పోషించారని అన్నారు. ముస్లిం సబ్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారుఅదే విధంగా ముస్లిం సబ్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.మనమందరం ఒక తాటి మీదకు వచ్చి భారీ మెజారిటీతో ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని గెలిపించి పార్లమెంట్కు పంపించాలన్నారు . ఈ సమావేశములో ఎస్కె కరీం పాషా జిల్లా వైస్ ప్రెసిడెంట్,ఎండి కమార్ టౌన్ జనరల్ సెక్రెటరీ,ఎస్కె జానీ పాషా టౌన్ ప్రెసిడెంట్,ఎస్కె అహ్మద్ టౌన్ సెక్రెటరీ,నయీమ్ యూత్ టౌన్ ప్రెసిడెంట్,ఉద్యమకారుడు సయ్యద్ రషీద్,అక్బర్, ఆసలం, జావేద్,ఎస్ కే యాకూబ్, ఎస్ కే వజీర్,షబ్బీర్, అబ్దుల్ రెహమాన్ కొత్తగూడం, అశ్వరావుపేట నియోజకవర్గం కార్యకర్తలు నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ప్రాణాలకు రక్షణ చర్యలేవి: సిఐటియు

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-ఎండల తీవ్రతతో ఉష్ణోగ్రత 48, 50 డిగ్రీలు దాటి మరొక ప్రక్క ఓపెన్ కాస్టుల్లో గ్యాస్ వెలువడుతూ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ, ప్రాణాలను అరిచేతులో పెట్టుకొని పని చేస్తున్నకార్మికుల ప్రాణాలకు రక్షణ చర్యలు తీసుకోవాలని సిఐటియు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు . షిఫ్ట్ టైమింగ్స్ ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో షిఫ్ట్ నాలుగు గంటల నుండి పదకొండు గంటల వరకు మార్చమని కార్మికులు లబోదిబో మొత్తుకున్న గెలిచిన గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాలు తూతూ మంత్రంగా పని గంటలు మార్చి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు . ఒక ప్రక్కన ప్రభుత్వము ఈ ఎండలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్న కూడా పట్టించుకోకుండా గతంలో షిఫ్ట్ టైమింగ్ మార్చినట్లుగా మార్పు చేయకుండా తిమ్మిని బమ్మిని చేసినట్లుగా టైమింగ్స్ మార్చి సింగరేణి మేనేజ్మెంట్ చేతులు దులుపుకోవడం సరైనది కాదని, ఇప్పటికైనా వెంటనే పనివేళలు మార్చాలని లేనిపక్షంలో కార్మికుల నుండి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఏఐటియుసి, ఐఎన్టీయూసీ కార్మికులను ఇలా మోసం చేయటం సరియైనది కాదని ఆయన పేర్కొన్నారు.



## కారెల్ మార్క్స్, అరుణోదయ రామారావు లకు విప్లవ జోహార్లు.



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో మార్క్సిస్ట్ మహనీయుడు కామ్రేడ్ మార్క్స్ 207 వ జయంతి ,అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి: అమరుడు. కామ్రేడ్ అరుణోదయ రామారావు 5వ వర్ధంతి సందర్భంగా నివాళు లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా లిభారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్ట్యూ )జిల్లా నాయకులు నిమ్మల రాంబాబులి మాట్లాడుతూ కారల్ మార్క్స్ 1818 లో జర్మనీలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించి రాజకీయ ఆర్థిక శాస్త్రం, హెగేలియన్ తత్వశాస్త్రం. చదివి లండన్ వెళ్లి ఏంగెల్స్ కూడా తన అభిప్రాయాలు కలిగి ఉండడంతో ప్రపంచంలో పేద ,గొప్ప ,కులం, మతం ,ప్రాంతీయ బేధం లాంటి అసమానతలు లేని.,దోపిడి, దౌరతనం , అణిచివేత లాంటి నిరంకుశ పరిపాలన లేని సమాజాన్ని స్థాపించాలని. తన జీవితమంతా అవిశ్రాంతంగా కృషిచేసి ప్రపంచ శ్రామిక, అణగారిన వర్గానికి గొప్ప మార్గం అందించాడని అలాంటి గొప్ప కమ్యూనిస్టు నాయకులు ప్రస్తుత దోపిడి సమాజానికి తక్షణ అవసరమని అన్నారు.అలాగే అరుణోదయ రామారావు కూడా చిన్ననాటి నుండి. పేద ప్రజలను నిత్యం దోపిడీ చేస్తున్న దుర్మార్గులకు వ్యతిరేకంగా, పెట్టుబడి దారి, పెత్తందారులకు అనుకూలంగా పరిపాలిస్తున్న బూర్జువా పాలకుల మోసాల గుట్టు విప్పి తన ఆటపాటల ద్వారా మేల్కొల్పి విప్లవ కమ్యూనిస్ట్ నాయకుడిగా ఆంధ్ర తెలంగాణ తదితర రాష్ట్రాలలో గొప్ప ప్రజా గాయకుడిగా నిలిచాడని, నేడు కవులు, కళాకారులు దోపిడిదారులు వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి ప్రజాకళల్ని దోపిడీదారులకు అనుకూలంగా మలుస్తూ దిగజారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నేటి యువతి ,యువకులు, విద్యార్థులు, మేధావులు. రాజకీయ ,సామాజిక ,ఆర్థిక తత్వ శాస్త్రాలను అధ్యయనం చేసి సమసమాజ స్థాపన కోసం ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పాల్వంచ మండల కార్యదర్శి: పూణెం రమేష్ పట్టణ కార్యదర్శి:రాయబారపు వెంకటేశ్వర్లు,భాస్కర్, బి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బీటలు

**– అడుగడుగునా పగుళ్లు**

**– ముక్కున వేలేసుకుంటున్న ప్రజలు**

**– వైకుంఠధామం అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపం**












**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

అభివృద్ధి బీటలు వారింది, పది కాలాలపాటు మన్నికగా ఉండాల్సిన రోడ్డు పట్టుమని పది నెలలు కాకుండానే నోరు తెరిచి నవ్వుతుంది. పట్టణ శివార్లలో ప్రదాన హైవేకి ఆనుకుని ఉన్న వైకుంఠ దామంలో జరిగిన అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపం కళ్ళకుకట్టినట్లు కనిపిసుంది. ఇప్పటికే వైకుంఠ దామంలో కొంత స్థలం కబ్జాకు గురైందని ప్రజలు చెవులు కొరుకుంటున్నారు. గత ప్రభుత్వ హాయాంలో వైకుంఠ దామం అభివృద్ధికి భారీగా నిదులు సమకూర్చారని. ఈ నిధులతో కాంపౌండ్ వాల్, సెక్యూరిటీ రూం, సీసీ రోడ్డు, డ్రైనేజీ, అస్తికలు భద్రపరచు గది, క్యాంటీన్, వాటర్ పైప్ లైన్ , శివుని విగ్రహంతో పాటు, ఆహ్లాదకరమైన పార్క్ తదితరపనులు చేపట్టి నాణ్యతతో పూర్తి చేయాల్సి ఉండగా, చేపట్టిన పనులు పూర్తి నాణ్యతా లోపంతో వెక్కిరిస్తున్నాయని ప్రజలు, ఖర్మకాండల సమయంలో వైకుంఠ దామానికి వచ్చిన బందువులు మాట్లాడుకుంటున్నారు. నిత్యం పదుల సంఖ్యలో వైకుంఠధామానికి ప్రజలు వస్తూ పోతుంటారని, ఖర్మకాండల సమయంలో ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో కోట్ల రూపాయలతో వైకుంఠధామం సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారని, ఆదిలోనే పనులలో డొల్లతనం కనిపిస్తుందని వాపోతున్నారు. నీటి పైప్ లైన్ పగిలిపోయి నెలలు గడుస్తుందని, ఈ విషయం సదరు కాంట్రాక్టర్ కు తెలిపినా పట్టించుకోలేదని, అసలు అభివృద్ధికి ఎన్ని నిధులు ఏ గ్రాంట్ వచ్చాయో కూడా తమకు తెలియదని వైస్ చైర్మన్ తోట సుజలరాణి తెలిపారు. వైకుంఠ దామంలో ఎన్ని కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి. ఏ ,ఏ గ్రాంటుల నుండి నిధులు మంజూరయ్యాయి తదితర విషయాలపై వివరణ కోరేందుకు మున్సిపల్ కమీషనర్ రవిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ లో అందుబాటులోకి రాలేదు. ఏది ఏమైనప్పటికి ప్రజాధనం మట్టి పాలు కాకుండా పనులలో నాణ్యత ఉండేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బోనకల్‌లో రెండు దుకాణల్లో చోరీ

**–విచారణ చేపట్టిన ఎస్సై**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

బోనకల్ లో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని ఆగంతకులు రెండు దుకాణల్లో చోరీకి పాల్పడ్డారు. మండల కేంద్రమైన బోనకల్ లోని ఖమ్మం బస్టాండ్ సెంటర్ లో ఉన్న రెండు దుకాణల్లో గుర్తు తెలియని ఆగంతకులు శనివారం అర్ధరాత్రి రాజు పాల విక్రయ కేంద్రం, శ్రీ ప్రసన్న బండ్లమాంబ ఫుట్ వేర్ అండ్ ఫ్యాన్సీ షాపుల్లో వెనుక వైపు నుండి తలుపులు పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. రాజు పాల విక్రయ కేంద్రంలో రూ. 20,000 ల నగదు, ప్రక్కనే వున్న ఫ్యాన్సీ కంగన్ హోల్ రూ. 5000 ల నగదుతో చోరీకి పాల్పడ్డారు. ఫ్యాన్సీ దుకాణంలో నగదు తో పాటు రూ. 54,000 ల విలువైన చేసే సామాగ్రిని ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం చోరీ విషయాన్ని గమనిం చిన రెండు దుకాణల నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న ఖమ్మం సిసిఎస్ సిఐ బాలాజీ, స్థానిక ఎస్సై మధుబాబు సంఘటనా స్థలానికి చేరుకుని షాపు నిర్వాహకుల ద్వారా చోరికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చోరికి గురైన దుకాణ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని బోనకల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# బోనకల్‌కు ముగ్గురు మంత్రులు రాక

**– ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ...**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమ వారం మండల కేంద్రమైన బోనకల్ లోని సాయిబాబా మందిరం వద్ద నుండి రోడ్ షో కార్యక్రమం, పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్నర్ మీటింగ్ కలదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన ఉన్నారని వారితోపాటు సిపిఎం, సిపిఐ పార్టీల జిల్లా ముఖ్య నేతలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం పాల్గొనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# డీప్‌ఫేక్ ఆడియోలు సమాజానికి పెను ముప్పు

**–గత కొంత కాలంగా తనపైన అసత్య ప్రచారం చేస్తున్నారు**

**–గత ఎన్నికల్లో కూడా ఇలానే చేశారు..,–కృత్రిమ మేధస్సుతో పొంచి ఉన్న ప్రమాదం**

**–ఒక ప్రకటనలో మాజీ మంత్రి పువ్వాడ**

**ఖమ్మం సూర్య ప్రతినిధి..**



డీప్ ఫేక్ ఆడియోలు సమాజానికి పెను ముప్పుగా మారుతున్నాయని ఇవి సమాజంలో గందరగోళానికి కారణమవుతున్నాయి అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా తనపైన అసత్య ప్రచారం చేస్తున్నారని, గత ఎన్నికల తరుణంలో కూడా ఇదే మాదిరిగా.. ఇప్పుడు కూడా కొందరు ఆగంతకులు తను మాట్లాడినట్టుగా ఓ డీప్ ఫేక్ ఆడియోను సృష్టించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విధమైన జరుగుతున్న దుష్ప్రచారం చేసే వారిపై చట్టపరమైన న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి డీప్ ఫేక్ ఆడియోలపై ప్రజలకు మీడియా వారు అవగాహన కల్పించాలని కానీ కొన్ని దినపత్రికలు దురుద్దేశపూర్వకంగా వాటిని ప్రజల్లో నిజం అని మైమరిపించేలా తప్పుడు ప్రచురణ చేస్తున్నారని దీన్ని పువ్వాడ తీవ్రంగా ఖండించారు. వీటిని సృష్టించడానికి కృత్రిమ మేధను ఉపయోగించడం ద్వారా ప్రమాదం పొంచి ఉన్నదని, సమస్యాత్మకమని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు.

# వడదెబ్బ తగిలి ఒక వ్యక్తి మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

వడదెబ్బ తగిలి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండా కు చెందిన బుక్య రాము(50) శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ చూసేందుకు వచ్చి తిరిగి సూర్య బంజర తండా స్వగ్రామానికి దగ్గర దారిలో నడుచుకుంటూ వెళ్లే క్రమంలో వడదెబ్బకు గురయ్యాడు. విఎం బంజర్ గ్రామ పరిధిలోని సప్తపది ఫంక్షన్ హాల్ వెనుకకుండా త్వరగా ఇంటికి వెళ్లాలని ఆత్రుతలో నడుచుకుంటూ వెళుతుండగా చిత్తలూరు వెంకటేశ్వరరావు పొలంలో వడదెబ్బకు గురై మృతి చెందాడు. శుక్రవారం ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు

# ఖమ్మంలో వాసవి గార్డెన్స్ లో ఆర్య వైశ్య సమ్మేళనంలో పాల్గొన్న బిజెపి నాయకులు












**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం పట్టణంలోని వాసవి గార్డెన్స్ లో నిర్వహించిన ఆర్య వైశ్య సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా హాజరైన ధర్మ రక్ష ఫౌండర్ చైర్మన్ శ్రీ చికోటి ప్రవీణ్ , ఖమ్మం లోక్ సభ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ .రాష్ట్ర ఆర్య వైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి. ఉప్పల శారద , జిల్లా ఆర్య వైశ్య విభాగం అధ్యక్షులు వనమా వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ బీజేపీ లో దేశ భక్తి ఉందని, నారి శక్తి ఉందని, యువ శక్తి ఉందని, అరవై సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ లో స్కామ్ లు, అవినీతి పరులు తప్ప ఏమి లేదన్నారు. దేశ రక్షణ కోసం నిరంతరం కృషి చెసే వ్యక్తి మోదీ అని, ఈరోజు ఖమ్మం జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే బీజేపీ ప్రభుత్వం కేటాయించిన నిధులతోనే అన్నారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో కెసిఆర్ రికార్డ్ కొట్టాడని అన్నారు. మన హిందువుల సంక్షేమం కోసం కొట్లాడుతున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని, అయోధ్య లో రామ మందిరం పూర్తి కావడానికి కారణజన్ముడు మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ వల్లనే అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మా అడ్డా అని చెప్తున్నారని, కానీ ఖమ్మం తాండ్ర వినోద్ రావు అడ్డా కాబోతుందని అన్నారు.ప్రతి ఒక్కరు రాబోయే వారం రోజులు కష్టపడి వినోద్ రావు ని గెలిపించాలని కోరారు. వినోద్ రావు మాట్లాడుతూ భారత దేశాన్ని ఒక శక్తివంతమైన దేశంగా ముందుకు తీసుకుపోతున్న నరేంద్రమోదీ ని మనం మళ్ళీ ప్రధానమంత్రిగా గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశంలో అనేక పార్టీలున్న మన సంస్కృతి, సంప్రదా యాలను కాపాడేది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉంది కాబట్టే అయోధ్య రామ మందిరం నిర్మి%శీ% చబడిం దని, తనని ఎంపీగా గెలిపిస్తే దక్షిణ అయోధ్య గా పిలవబడే మన భద్రాచల దేవస్థానాన్ని కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎవరికి ఓటు వేస్తే దేశం అభివృద్ధి చెందుతుందో, ఎవరికి ఓటు వేస్తే దేశంలో అవినీతి పెరుగుతుందో మీకు తెలుసన్నారు.నరేంద్రమోదీ ని ఆదర్శంగా తీసుకోని ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి మీకు సేవ చేయడా నికి వచ్చానని, వచ్చే ఎన్నికల్లో తనని ఎంపీగా గెలిపించాలని కోరారు.

# మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం

### ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం కొనసాగుతుందని , 3వ సారీ కూడా నరేంద్రమోడీ ప్రధాని అవుతారని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుదర్శన్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే దళితులకు గిరిజనులకు ఫలాలు పదవులు దక్కుతున్నాయని అన్నారు. కేంద్రంలో దళిత, గిరిజనులు 18 మంది మంత్రులుగా ఉన్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ దళిత, గిరిజనులకు ఎంతమందికి మంత్రి పదవులు ఇచ్చారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి దళిత, గిరిజనులకు రాష్ట్రపతి పదవులు ఇచ్చి గౌరవించిందని గుర్తుచేశారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ మాదిగలకు మొండి చేయి చూపిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపికి మందకృష్ణ మాదిగ మద్దతు ఇచ్చారని అన్నారు. దేశ రక్షణతో పాటు దళిత, గిరిజనుల సంక్షేమ, అభివృద్ధికి కృషిచేస్తున్న మోడీ ప్రధాని కావాలంటే ఆయన ప్రతినిధి తాండ్ర వినోద్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్, కొత్తపల్లి పృధ్వి, తగరం శ్రీనివాస్, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.యస్.పార్టీకి భారీ షాక్





**వైరా.సూర్యమేజర్ న్యూస్:** కేంద్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలంలో బి ఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది బిఆర్ఎస్ పార్టీకి చెందిన వైరా ఎంపీపీ వేల్పుల పావని జడ్పిటిసి నంబూరు కనకదుర్గ పార్టీ జిల్లా నాయకులు మేడూరు రామారావు పలువురు మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు వైరా మండలం గొల్లపూడి గ్రామంలో ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గా ప్రసాద్ నాయకత్వంలో వైరా మండల పరిషత్ అధ్యక్షురాలు వేల్పుల పావని జడ్పిటిసి నంబూరు కనకదుర్గ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మేడూరు రామారావు డాక్టర్ బి కోటయ్య పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలోచేరారు.చేరిన నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ పువ్వా ళ్ల దుర్గాప్రసాద్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందని తెలిపారు గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్టాన్ని అప్పుల ఊబిలోకి తెచ్చారని అన్నారు రాష్ట్రంలో పేద ప్రజలపై 7 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ పేదలకు ఇండ్లు పలు సంక్షేమ పథకాలు పార్లమెంట్ ఎన్నికల అయిన వెంటనే అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలన కొనసాగుతుందని అన్నారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలిపారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, వెంకట నర్సిరెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ పంపిణీ

**వైరా.సూర్య రూరల్ న్యూస్ :** అవసరాలకు డబ్బులు ఇచ్చేదానికంటే వారి జీవనోపాధికి అవసరమైన సామాగ్రిని అందించినట్లయితే వారు భవిష్యత్తులో రాణించగలుగుతారని జీవనానికి కావలసిన అవసరాలు సమకూర్చుకోగలుగుతారని లయన్స్ క్లబ్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు. లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన స్థానిక యం. కే. ఐరన్ సిండికేట్ నందు జరిగిన కార్యక్రమంలో రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ లక్ష్మీరాజ్యం గార్ల పెళ్లిరోజును పురస్కరించుకొని వైరా కు చెందిన నిరుపేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేంద్ర రావు జిఎంటి కోఆర్డినేటర్ యు.శ్యాంబాబు రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ కార్యదర్శి అబ్బూరి రమేష్. చింతోజు నాగేశ్వరరావు, తాడికొండ రాము చెరుకూరి శ్రీనివాసరావు ఎలమద్ది శీను తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.



# మాదిగల జాతిద్రోహి మందకృష్ణ మాదిగ

**30 సంవత్సరాలుగా మాదిగల అభివృద్ధికి అడ్డుకట్ట**

**తెలంగాణ మాదిగ సంఘాల మహా కూటమి రాష్ట్ర అధ్యక్షులు పోకల శేఖర్ కుమార్ మాదిగ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** 1994 నుండి 24వరకు 30 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు మాదిగ జాతిని వ్యతిరేకంగా ప్రకటించడం తన ఆలోచన విధానంతో ప్రతిపక్షాలకు ప్యాకేజీ స్టార్ గా మారటం తెలంగాణ మాదిగ ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలంగాణ మాదిగ సంఘాల మహా కూటమి రాష్ట్ర అధ్యక్షులు పోకల శేఖర్ కుమార్ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం మాదిగ సంఘాల మహా కూటమి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోకల శేఖర్ కుమార్ మాదిగ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పేరుతో మందకృష్ణ మాదిగ అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు మాదిగలను వ్యతిరేకం చేస్తూ ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు మద్దతు పలుకుతూ, ఉద్యమాలు నిర్వహిస్తూ మాదిగల అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణకు వర్గీకరణకు సీఎం రాజశేఖర్ రెడ్డి మద్దతు ప్రకటించినప్పటికీ ప్రతిపక్షంలో ఉన్న టిడిపికి మద్దతు ప్రకటించి కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పోరాటం చేశాడన్నారు. మాదిగల త్యాగాలతో నాయకుడుగా ఎదిగిన మందకృష్ణ మాదిగ జాతి ద్రోహిగా మారిందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఎంతోమంది మాదిగలు అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపి అధికార ఫలాలు మాదిగలకు దక్కకుండా చేశాడని అన్నారు. బిజెపి అధికారంలోకి రాకముందు అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించి పదేళ్లు అధికారంలో ఉండి కూడా వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తుంటే, మరోవైపు రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటిస్తుంటే మందకృష్ణ మాదిగ బిజెపికి మద్దతుగా మాదిగలు బిజెపికి ఓట్లు వేయాలనే విధంగా ప్రచారం చేస్తుంటే మాదిగ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మాదిగల వ్యతిరేక పార్టీ అయిన బిఆర్ఎస్ ను మాదిగలు ఓడించి ఐకమత్యంతో కాంగ్రెస్ ను గెలిపించుకున్నాం అన్నారు. మరలా ఇప్పుడు మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తుంటే, మాదిగ జాతికి అభివృద్ధి ఫలాలు దక్కకుండా ఉండేందుకు బిజెపి దగ్గర ప్యాకేజీ తీసుకొని మాదిగ సమాజాన్ని మోసం చేసేందుకు కృష్ణ మాదిగ చేస్తున్న కుట్రలను బట్టబయలు చేసేందుకే తెలంగాణ మాదిగ సంఘాల మహా కూటమి ఏర్పడిందని అందులో భాగంగానే తెలంగాణలోని 17 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. తెలంగాణ మాదిగలు మందకృష్ణ మాదిగలను నమ్మొద్దని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో గొర్ల మోహన్ రావు మాదిగ, మట్టే గురుమూర్తి మాదిగ, నకిరికంటి సంజీవరావు మాదిగ, తడికమల్ల చిరంజీవి మాదిగ, రామకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్‌ని పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారి తల్లిగారైన లక్ష్మీబాయి గారు నిన్న పరమపదించారు. ఈ విషయం తెలుసుకుని బలరాం నాయక్ గారిని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితోపాటు ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్. గుగులోతు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## 2 కే రన్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ




**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్వీప్ ఆక్టివిటీస్ లో భాగంగా జే వి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ రవి 2కె రన్ ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ నుండి హనుమాన్ నగర్ ఫ్లైఓవర్ వరకు కొనసాగింది. ఇందులో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ సి. సి క్యాడెట్స్, విద్యార్థులు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు తమ విలువైన ఓటు హక్కును వారి బాధ్యతగా గుర్తించాలని ప్రోత్సాహాన్ని కల్పిస్తూ ఓటు వినియోగశాతం పెంచడమే లక్ష్యంగా "ఓటేద్దాం ఓటేద్దాం – మే 13న ఓటేద్దాం" అనే నినాదంతో 2కే రన్ ద్వారా ఓటు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.కె.విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ మునిసిపల్ కమిషనర్ రవి, ఎన్ఎస్ఎస్ పిఒ డా.ఎం.మాధవి, పీర్ సాహెబ్, డా.జి.విజయలక్ష్మి రాజ్యలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు

**ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి షేక్ బాజీ బాబా**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి**

**రామ సహాయం రఘురాంరెడ్డి గెలుపు తథ్యం.**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్/):** ఖమ్మం పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి కి తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఖమ్మం నుండి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని, ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి షేక్ బాజీ బాబా అన్నారు.దేశంలో సోనియా రాహుల్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని, కేంద్రంలో కాంగ్రెస్ రావటం ప్రస్తుతం అవసరం ఆవశ్యకత ఉందని, ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిని సాధిస్తుందని,అనేక ప్రాజెక్టులో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉన్నదని, తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిపిఐ సిపిఎం నాయకుల సహకారంతో భారీ మెజారిటీతో రామసహాయం రఘురాం రెడ్డి గెలవబోతున్నారని, అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీని, అదేవిధంగా ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడం లక్ష్యంగా ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.మాయ మాటలు చెప్పి ఓట్లను దండుకునేందుకు పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.యువత విద్యార్థులు ఓటర్లను చైతన్యపరిచి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి భారీ మెజార్టీతో పార్లమెంటు అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ని గెలిపించాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యం



**వైరా. ఏన్కూరు. సూర్యమేజర్ న్యూస్:** కమ్యూనిస్టులు, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నియోజకవర్గ సమన్వయకర్తలు మారంపూడి రోశయ్య, భూక్య వీరభద్రం కోరారు. ఆదివారం ఏన్కూరు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనస్పర్ధలను మాని, ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. మత విద్వేషణను రెచ్చగొడుతున్న బిజెపి పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుపు ఖాయమని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్తలు ఎర్ర బాబు, వేముల కృష్ణ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు దంతే బోయిన నాగేశ్వరరావు, బానోతు బాలాజీ, ఏర్పుల రాములు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, ముక్తి వెంకటేశ్వర్లు, స్వర్ణ ప్రహ్లాద రావు, వరదబోయిన శ్రీను, గిద్దగిరి సత్యనారాయణ, నల్లమల శివకుమార్, భూక్యాలాలు నాయక్, గుర్రం రవి, జాగర్లమూడి రంజిత్ కుమార్, మంకెన కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## విజయవంతమైన ప్రత్యేక వైద్య శిబిరం

**మేఘశ్రీ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** బీపీ, షుగర్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని మేఘ శ్రీ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి , పేద ప్రజల ఆశాజ్యోతి, సిపిఐ సీనియర్ నాయకులు తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం మండలం కేంద్రంలో మేఘ శ్రీ హాస్పటల్ నందు నిర్వహించే ప్రత్యేక మెగా వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీపీ షుగర్ పేషెంట్లు అవగాహన లోపంతో సరైన వైద్యం పొందక పక్షవాతం, బ్రెయిన్ స్ట్రోక్, గుండె జబ్బులకు గురవుతున్నారన్నారు. బీపీ, షుగర్ వ్యాధు లతో బాధపడుతున్నవారు వైద్యం కోసం ఖమ్మం, ఇతరత్ర పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. వీరికి సమయంతో పాటు నెలకు రూ.1000 నుండి రూ.2000 వరకు ఖర్చు తప్పుతుందన్నారు.ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో రూ.100కే నెలకు సరిపడ బీపీ, షుగర్ మందులు అందజేస్తున్న బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. ఈ ప్రత్యేక శిబిరం మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. ఈ శిబిరాన్ని మండలం లోని బీపీ షుగర్ పేషెంట్లు స్వదినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీడబ్ల్యూఏ టీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు క్యాంప్ నిర్వాహకులు ఆకెన పవన్, ల్యాబ్ టెక్నీషియన్లు యంగల గిరి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మనదేశానికి రక్షిచేది కాంగ్రెస్ పార్టీయే

రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ పార్టీతో సాధ్యం...

ఆర్టిఐ మాజీ కమిషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మే 5)మనదేశానికి కాంగ్రెస్ పార్టీ రక్షించేది, రాజ్యాంగ పరిరక్షించడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని,రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల ప్రజలను ఆర్టిఐ మాజీ కమిషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్ కోరారు.ఈ మేరకు సింగరేణి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఆర్టిఐ కమిషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో బడుగు బలహీన ఎస్టి,ఎస్సి, బిసి,హరిజన గిరిజనులకు ఒరిగింది ఏమీ లేదని పేద, వెనకబడిన వర్గాల ప్రజల అభ్యున్నత కోసం పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.హస్తం గుర్తు..పేదోళ్లకు నేస్తం అందుకోసమే మే 13 వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గాబరా గాబరా కాకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రి చేసుకొని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందనితెలిపారు. కావున మళ్లీ బీజేపీ ప్రభుత్వం వస్తే రాజ్యాంగం ప్రమాదం లో ఉంది రాజ్యాంగాన్ని మారుస్తాం రిజర్వేషన్లు తీసేస్తామని మాటల్ని పటాపంచలు చేయాలంటే కాంగ్రెస్ పార్టీ ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధిలో భాగ్య స్వాములుకావాలన్నారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి,చేతి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శంకర్ నాయక్ కోరారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నాయకత్వంలోనే మరింత అభివృద్ధి అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సురేందర్ మునియార్, గుగులోత్ భీముడు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,హనీఫ్,ఓయూ నాయకులు ప్రవీణ్ కుమార్ ,ఎం.అనిల్ కుమార్, రాజశేఖర్ యాదవ్,రంజిత్ సింగ్ ,బి.సురేష్ తుదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి బీజేపీలోకి భారీ చేరికలు

ప్రత్యామ్నాయం చూచుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మే5) మండలం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలకు ఆ పార్టీ నేతలు అసక్తి చూపించకపోవటం, కార్యకర్తలనుండి వ్యతిరేకత ఎదురవతుండటంతో బీఆర్ఎస్‌నేతలు ప్రత్యామ్నాయ పార్టీల వైపు చూస్తున్నారు. దానిలో భాగంగా ఆదివారం కారేపల్లి మండలం నుండి తాజా ఎంపీటీసీతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు బీజేపీలో చేరిపోయారు.బీఆర్ఎస్ మాజీ ప్రధానకార్యదర్శి అజ్మీర వీరన్న, ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, సర్పంచ్ సంఘం అధ్యక్షులు భూక్యా రంగారావు ల నాయకత్వంలో ఖమ్మంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు సమక్షంలో కాషాయ కండువాలు కప్పుకున్నారు. బీజేపీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్‌లు అజ్మీర అరుణ,మాలోత్ రాంజీ, ఈసం అరుణ,ధర్మసోత్ మౌనిక,తేజావత్ మంగమ్మ, వాంకుడోత్ కృష్ణ,దారావత్ రాజు, మాజీ ఎంపీటీసీ వాంకుడోత్ కమల సుక్యా, బీఎస్‌పీ నాయకులు బానోత్ వెంకిట్యా లతో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు. వీరికి బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్రా వినోద్ రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణరాథోడ్, తురక నారాయణ, కల్తి రాంప్రసాద్,దనసరి శ్రీను, భూక్యా సుజాత తదితరులు ఉన్నారు.

# 8న ప్రపంచ తలసేమియా దినోత్సవం

సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు





**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్) :** ప్రపంచ తలసేమియా దినోత్సవం ఈ నెల 8న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ కోశాధికారి పి.రవిచంద్రలు తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని రితన్య ఆసుపత్రిలోని తలసేమియా డేకేర్ సెంటర్‌లో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాదిలా ఈ ఏడాది కూడా నెల రోజుల కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. చిన్నారులకు అవసరమైన రక్తం కోసం రక్తదాన శిబిరాలు, వ్యాధిని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు, ఉచిత మందుల పంపిణీ నిర్వహించామన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న బుధవారం జరిగే కార్యక్రమంలో చిన్నారులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 8 మంది చిన్నారులకు బోన్ మ్యారో చికిత్స చేయించి విజయం సాధించామని, ఈ ఏడాది ఎక్కువ మంది చిన్నారులకు బోన్‌మ్యారో చికిత్స చేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం డేకేర్ సెంటర్‌లో చిన్నారులకు మ్యూజికల్ చైర్, లేమన్ స్పూన్, బెలూన్స్ తదితర పోటీలు నిర్వహించామని, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, సభ్యులు పి.ఉదయ్‌భాస్కర్, పి.అనిత, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య బీజేపీ మతోన్మాద చిచ్చు

ధరల భారంతో పేదల జీవితాలు ఆగం

భూక్యా బావుసింగ్ వర్ధంతి సభలో సీపీఎం నేత భూక్యా వీరభద్రం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మే 5) బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల మధ్య మతోన్మాద చిచ్చు రగిలిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం విమర్శించారు. ఆదివారం కారేపల్లి మండలం నానునగర్‌తండాలో సీపీఎం సీనియర్ నాయకులు పోడు పోరాట యోధుడు భూక్యా బావుసింగ్ 2వ వర్ధంతి జరిగింది. ఈసందర్భంగా బావుసింగ్ స్థూపానికి వీరభద్రం పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా యనమనగండ్ల రవి అధ్యక్షతన జరిగిన సభలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ బీజేపీ పాలనలో పేదలు, మధ్యతరగతి కి ఒరిగిందేమి లేదన్నారు. నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పేదల జీవితాలు ఆగం అయ్యాయన్నారు. ప్రజా సంపద్నెన ప్రభుత్వ రంగ సంస్థలు మోడీ తన అనంగులైన అదానీ, అంబానీలకు అప్పనంగా కట్టపెట్టున్నాడని విమర్శించారు. మోడీ పాలనతో ప్రపంచ వ్యాప్తంగా భారత దేశ ప్రతిష్ట మసకబారిందన్నారు. చీమలపాడు ప్రాంతంలో పోడు, కూలీ పోరాటాలలో భూక్యా బావుసింగ్ అయన కుటుంబం భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ దాని మద్దతు పార్టీలను ఓడిరచటమే అమరులైన బావుసింగ్ కు ఇచ్చే నివాళ్లు అని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వల్లబోయిన కొండలరావు, మన్నెం బ్రహ్మయ్య,ఎరిపోతు భద్రయ్య, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు అజ్మీర శోభన్ బాబు, మాలోతు హనుమా, భారతలక్ష్మి, మాచర్ల రమేష్, రాంజీ, భూక్య బావుసింగ్, హరిచంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డికి ఆదివాసీల సంపూర్ణ మద్దతు

నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉషాకిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ విజయ్




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం పేదల నుంచి దోచి పెద్దలకు పెట్టడం అలవాటుగా మారి, అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం మరచి పెట్టుబడిదారీ వ్యవస్థను పెంచి పోషిస్తున్న బీజేపీ కి తగిన బుద్ది చెప్పాలంటే ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి ఆదివాసీ, గిరిజనులు సంపూర్ణ మద్దతుతో గెలిపించాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉషాకిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ విజయ్ లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశంలో రైతు వ్యతిరేక చట్టాలతో రైతులు, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిందని అన్నారు. ఆదివాసులు, గిరిజనుల బ్రతుకులను ఛిద్రం చేసేందుకు మనువాదాన్ని బీజేపీ పెంచి పోషిస్తోందని విమర్శించారు. బీజేపీ రాజ్యాంగాన్ని విస్మరించి ప్రజాస్వామ్య విలువలను పతనం చేసేందుకు రిజర్వేషన్లను రద్దుచేస్తామని ప్రకటిస్తున్నారన్నారు. తెలంగాణలో ఆదివాసి, గిరిజన వికేంద్రీకరణ అభివృద్ధి కోసం మూడు ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆదివాసీలు, లంబాడీలు, ఏకలవ్యులు వారి ఓటును ఏకపక్షంగా కాంగ్రెస్ కు వేసి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లం దేవరాయ, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఝాన్సీలక్ష్మి, ఆర్గనైజర్లు దేవరాయ సురేష్, వలువాయి శ్రీను, రాష్ట్ర బంజారా మహిళా కో-కన్వీనర్ వినోద నాయక్, బల్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ

## లింగాల రవికుమార్ ఆధ్వర్యంలో నేడు ఆత్మీయ సమ్మేళనం ను జయప్రదం చేయండి




**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మే 5 ఖమ్మం నగరం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ సారధ్యంలో ది 6-5-24 సోమవారం ఉదయం 9 గంటలకు జమ్మిబండ ఆదిత్య థియేటర్ మధ్య రోడ్ నందు అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఇతర ప్రజాసంఘాల నేతలు నగర ప్రముఖులు పాల్గొంటారు ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ప్రజాస్వామ్యక వాదులు అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం కార్యకర్తలు లింగాల రవికుమార్ అభిమానులు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము. బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫోన్. 9849629668

## బిజెపి అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమం





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మే 5 ఖమ్మం నగరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ 52 డివిజన్ లో ఓటర్ వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ ఇంచార్జ్ కొప్పుల లక్ష్మీనరసింహారావు టూటౌన్ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొప్పుల లక్ష్మి నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను అత్యంత మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఓటర్ మహాశయులకు కొప్పుల విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాసరి మధు, బూత్ అధ్యక్షులు దాసరి సాయి కమల్ మహిళా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో కడు నిరుపేదరాలికి కుట్టు మిషన్ వితరణ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ రోజు ది 5-5-2024 న రీజనల్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు గారి పెళ్ళిరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో మరియు మన లయన్ సభ్యుల ఆర్థిక సహకారంతో కడు నిరుపేదరాలైన కొణిజర్ల గ్రామము మరియు మండలము వాస్తవ్యురాలు శ్రీమతి %బాఖ% ఇమ్రాంభీ గారికి రు 7000/- లు విలువ చేసే కుట్టు మిషన్ వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, కోశాధికారి గడిపుడి జనార్ధన్, జోన్ చైర్మన్ డాక్టరు డి.పి. సి.రావు మరియు లయన్ సభ్యులు నాగుబండి క్రిష్ణ మూర్తి,గెల్లా శ్రీరామ్, వెంకన్న, కొణిజర్ల మాజీ జడ్. పి.టి.సి దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార ప్రతిపక్ష పార్టీలకు దీటుగా కాశిమళ్ల ప్రచారం



స్వతంత్ర అభ్యర్థి కాశీమళ్ల నాగేశ్వరరావు యాపిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించ ప్రార్థన



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మే 5 ఖమ్మం నగరం సామాన్యులకు అందుబాటులో ఉంటానని హామీ సామాన్యుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఆ సమస్యలు తెలిసిన వ్యక్తి ఉండాలని అన్నారు. ఉన్నత విద్యావంతుడిగా పేదల పక్షాన అనేకమైన పోరాటాలు చేశాననీ కాలవపై నిర్మించుకున్న పిల్లను తొలగించిన ప్రభుత్వంపై గతంలో పోరాటం చేసి పేదలకు వైయస్సార్ కాలనీలో ఇళ్లస్థలాలు వచ్చేలా చేసానని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును వజ్రాయుధంలా ఉపయోగించుకోవాలని నిజాయితీపరులను చట్ట సభలకు పంపించాలని కోరారు. వ్యాపారస్తులు డబ్బున్న వాళ్ళు, కుటుంబ పాలన కోరుకునేవాళ్లు అధికారంలోకి వస్తే తమ కుటుంబాలకే న్యాయం చేస్తారని వాళ్ళ ఆస్తులను పెంచుకుంటారని సామాన్యులకు వరిగేదేమిలేదని అన్నారు. అందుకే ప్రతి ఓటరు నిజాయితీగా అర్హత ఉన్న వాళ్ళకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలోని టిడిపి సెంటర్లో ఉన్న రైతు బజార్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రైతులు వ్యాపారులు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే రైతులకు వ్యాపారులకు వినియోగదారుల సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేవలం 500కు బిర్యానీ ప్యాకెట్లకు కోటర్ సీసాలకు మీ భవిష్యత్తును అమ్ముకోవద్దని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును వజ్రాయుధముల మలుచుకొని తమకు నచ్చిన, తమ కోసం పనిచేయగలిగిన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు దాటిన సామాన్యుడి పరిస్థితి ఇంకా ధైర్యంగానే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బలహీనులపై బలవంతులే పెత్తనం సాగిస్తున్నారని అన్నారు. ప్రతి ఎన్నికల్లో డబ్బే ప్రాతినిధ్యం వహిస్తుందని, ఈ విధానాన్ని పూర్తిగా మార్చివేయాలని, ప్రతి ఓటరు విద్యావంతుడు కావాలని ఆ దశగా ఆలోచించి, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తమ సీరియల్ నెంబర్ 17 ఎన్నికల గుర్తు యాపిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కాశమల్ల కోరారు

# ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి జోగ్ రామ్ నాయక్





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మే 4 ఖమ్మం పట్టణంలో నయాబజార్ స్కూల్ సెంటర్ నుండి మయూరి సెంటర్, పాత కలెక్టరేట్ మీదుగా వైరా రోడ్డు ద్వారా టుటౌన్ పోలీస్ స్టేషన్ దాకా బంజారా వేషధారణలో తన ఎన్నికల గుర్తు 'కుండ'ను ప్రదర్శిస్తూ డప్పు డ్యాన్సుల ద్వారా అట్టహాసంగా సాగిన ర్యాలీ, రోడ్ కార్నర్ సభలలో ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి తేజావత్ జోగ్ రాం నాయక్ మాట్లాడుతూ ఖమ్మం రాజకీయాలు చూస్తే బడా పార్టీల తరపున పోటీలో ఉన్న ధనిక వర్గాలవారు వారి స్వలాభాల కోసమో పేరు కోసమో హోరాహోరీ రాజకీయ వేడికోసమో నిలిచి రేపటి ఎన్నికల్లో ఓటును నోటు ద్వారా కొల్లగొట్టి మరల మరలా ఖమ్మం జిల్లా ప్రజలను మభ్యపెట్టి మోసం చేసేదే తప్ప మరొకటి కాదని ప్రజలు ఇకనైనా ఆలోచించి సంక్షేమం కోసం ప్రజా సమస్యల సాధన కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిచిన తనను గెలిపించాలని కోరారు తద్వారా ఖమ్మం ప్రజల గళాన్ని పార్లమెంటులో వినిపించి ఖమ్మం జిల్లాలో రైతుల యువకుల మహిళల హక్కులు సాధించే దిశగా ఖమ్మం పట్టణంలో పరిశ్రమలు రైతు ఉత్పత్తుల వినియోగ కేంద్రాలు పంటల మద్దతు ధరలకై ఉద్యోగ ఉపాధి అవకాశాలకై సస్యశ్యామల ఖమ్మం సాధనకై పోరాడతానని రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడి ధర్మబద్ధ పాలనసాగేందుకు అహర్నిశలు పాటుపడతానని తెలిపారు. అందుకు ఖమ్మం పట్టణ వాసులు ప్రజలు తమ అమూల్యమైన ఓటును బ్యాలెట్లోని 20వ నంబర్ ,"కుండ"గుర్తుపై ఓటేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి జోగ్ రాంనాయక్ కోరారు

# సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్ సతీమణి ని పరామర్శించిన కార్పొరేటర్ బి.జి క్లైమెంట్



పే బ్యాక్ టు సొసైటీ దళితరత్న వేణుగోపాల్ కుటుంబానికి అండగా వుంటుంది

జంగం లక్ష్మణరావు,చిలకబత్తిని కనకయ్య

మనో ధైర్యం కలిగి వుండాలి

యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షులు కందుల.ఉపేందర్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గుల్లగట్టు.ఎల్లయ్య

**ఖమ్మం టౌన్,మే5 :** ఖమ్మం నగరంలోని రాజకుమారి తల్లి పిల్లల హాస్పటల్ నందు శస్త్ర చికిత్స చేయించుకున్న జర్నలిస్ట్ వేణుగోపాల్ సతీమణి ఆరెంపుల గ్రామ విద్యాకమిటి చైర్మన్,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల.విజయను కార్పొరేటర్ బిజి క్లైమెంట్ పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, ధైర్యంగా వుండాలని తెలిపారు...పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు,యూనిటీ ఆఫ్ మాల అధ్యక్షులు మాట్లాడుతూ.. డా.స్వర్ణకుమారి మేడం ఎంతో క్లిష్టమైన సర్జరీ 3గంటల సమయం కేటాయించి సక్సెస్ చేశారని వారికి మా తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు అని, అలాగే వేణు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని,అధైర్య పడకుండా వుండాలని అన్నారు..

